తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :02, సంచిక : 308 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం ఫిబ్రవరి 15, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




## ప్రధాని మోడీ అసలు
# బిసియే కాదు

- ☛కులగణన సర్వేపై బిజెపి, బిఆర్ఎస్‌ల తప్పుడు ప్రచారం
- ☛జనగణను తప్పించుకునేందుకే బిజెపి విమర్శలు
- ☛రాహుల్ గాంధీ మాట శిరోధార్యంగా రాష్ట్రంలో కులగణన
- ☛గాంధీభవన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- సిఎం రేవంత్ వ్యాఖ్యలు

**హైదరాబాద్,14(తెలుగు వెలుగు):** ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని వివరాలు 2లో

---

## భారత్‌కు అత్యాధునిక
# యుద్ధ విమానాలు

- ఎఫ్ 35 లైటెనింగ్ యుద్ధ విమానాల విక్రయం
- మోడీ సమక్షంలో ప్రకటించిన అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్,14(తెలుగు వెలుగు):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత దేశానికి అత్యాధునిక యుద్ధ విమానాలను విక్ర యించ డానికి ముందుకు వచ్చారు. ప్రపంచం లోనే అగ్రశ్రేణి స్టెల్త్ ఫైటర్ జెట్లలో ఒకటైన లాక్‌హీడ్ మార్టిన్ ఎఫ్ 35 లైటెనింగ్ 2 వ రకం యుద్ధవిమానాలను భారత్‌కు అందించేందుకు సిద్ధమంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఈ సంవత్సరం నుంచి భారత దేశానికి మిలిటరీ ఉత్పత్తుల అమ్మకాలను అనేక బిలియన్ డాలర్లకు పెంచుతామని,భారత దేశానికి ఎఫ్ 35 స్టెల్త్ ఫైటర్లను వివరాలు 2లో

---

## వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి
# రికవరీ చేశారా..?

- ☛రైతులు రుణాలు చెల్లించకుంటే తలుపులు ఎత్తుకెల్తారా
- ☛నాబార్డ్ సమావేశంలో బ్యాంకుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల



**హైదరాబాద్,14(తెలుగు వెలుగు):** తీసుకు న్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరు దారుణమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడకండ మండలం రైతు ఇంటిగేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును మంత్రి తీవ్రంగా తప్పు పట్టారు. వేలకోట్లు ఎగవేసిన వారి నుంచి రికవరీ ఎలా చేస్తున్నారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదారబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. వివరాలు 2లో

---

## గుమ్మడిదలను మరో
# లగచర్ల చేయొద్దు

- ☛డంపుయార్డుతో కాలుష్యాన్ని నెత్తిన వేయకండి
- ☛గుమ్మడిదలలో నిరసనకు హరీష్ రావు సంఘీభావం



**సంగారెడ్డి,14(తెలుగు వెలుగు):** గుమ్మడి దలను మరో లగచర్ల చేయవద్దని మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. ఇక్కడ డంప్ యార్డు ఏర్పాటును ఉపసహంరిం చుకో వాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభు త్వం తీరుపై హరీష్ రావు మండిపడ్డారు. జీహెచ్ ఎంసీ డంప్‌యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ శు క్రవారం గుమ్మడిదలలో గత కొన్ని రోజులుగా స్థానికులు చేస్తున్న ఆందోళనకు మాజీ మంత్రి మద్దతు తెలుపుతూ.. సంఘీభావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు తెచ్చి మా నెత్తిన వేయకండి అంటే మొండిగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. వివరాలు 2లో

---

## రైతులకు
# కేంద్రం శుభవార్త

- 19వ విడత కిసాన్ నిధుల విడుదల
- 24న రైతుల ఖాతాల్లోకి జమ



**న్యూఢిల్లీ,14(తెలుగు వెలుగు):** రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల తేదీని ఖరారు చేసింది. ఫిబ్రవరి 24వ తేదీన రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమ చేస్తామని వెల్లడించింది. ఫిబ్రవరి 24వ తేదీన ప్రధాని వివరాలు 2లో

---

## ప్రజల రవాణాపర సమస్యలకు
# పరిష్కారం చూపాలి

- ☛రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కల్పించాలి
- ☛నూతనంగా నియమితులైన ఆర్‌టిఎ సభ్యులకు మంత్రి పొన్నం సూచన



**హైదరాబాద్,14(తెలుగు వెలుగు):**నూతనంగా నియమితులైన ఆర్‌టిఎ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా నియమైకమైన వారితో సమాచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని వివరాలు 2లో

---




## నోటా వోట్ల శాతంలో
# క్రమేపీ క్షీణత

**న్యూఢిల్లీ,14(తెలుగు వెలుగు):** ఇవిఎంలలో 'పైవారు ఎవరూ కాదు' ఆప్షన్ 2013లో ప్రవేశపెట్టినప్పటి నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల్లో అత్యల్ప శాతం నమోదైనట్లు ఎన్నికల కమిషన్ (ఇసి) డేటా వెల్లడించింది. నోటా ఆప్షన్‌ను మొదటిసారి 2014 లోకసభ ఎన్నికల్లో అమలులోకి తీసుకువచ్చారు. నిరుటి లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన డేటా ఉన్న పుస్తకం ఎన్నికల కమిషన్ 'అట్లాస్ వివరాలు 2లో

---

# రేవంత్ కొడితే ఎలా ఉంటుందో కేసీఆర్‌కు మరోసారి చెప్పాలనుకుంటున్నారా?

☛ఏడాదిగా మంత్రివర్గ విస్తరణపై రేవంత్ సైలెంట్‌గా ఉన్నది..బీఆరెస్ ను దెబ్బతీసేందుకేనా? ☛ఎవరెన్ని విమర్శలు చేసినా వ్యూహంలో భాగంగానే రేవంత్ మౌనం వహించారా?☛అంటే అవుననే సమాధానం వస్తోంది



**తెలంగాణ తెలుగు తెలుగు హైదరాబాద్ ప్రతినిధి:** నేను కొడితే మామూలుగా ఉండదు.. ఉట్టిగా కొట్టడం నాకు రాదు అంటూ ఫామ్ హౌజ్ లో హెచ్చరికలు చేసిన బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కు మరోసారి తన సత్తా ఏంటో చూపించేందుకు సీఎం రేవంత్ ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ కాదు..తను కొడితే ఎలా ఉంటుందో రుచి చూపించాలని ఫిక్స్ అయినట్లు సమాచారం. వివరాలు 2లో

---

## టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖర్‌కు
# అరుదైన గౌరవం

- ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారం ప్రకటించిన బ్రిటిష్



**ముంబై,14(తెలుగు వెలుగు):** టాటా గ్రూప్ సంస్థల చైర్మన్ నటరాజన్ చంద్ర శేఖర్‌కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటీష్ ప్రభుత్వం ఆయనకు ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారాన్ని ప్రకటించింది. బ్రిటన్, భారత్ మధ్య వ్యాపార సంబంధాల వివరాలు 2లో

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

# భారత్‌కు అత్యాధునిక యుద్ధ విమానాలు

(మొదటి పేజీ తరువాయి)

అందించడానికి మార్గం సుగమం చేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రధాని నరేంద్రమోడీతో సంయుక్త పత్రికా సమావేశంలో పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా భారత్ అమెరికాల మధ్య వాణిజ్య, దౌత్య సంబంధాలు, రక్షణ రంగంలో పరస్పర సహకారం వంటి అంశాలు వీరి చర్చల్లో చోటు చేసుకున్నాయి. ఆ తరువాత వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. భారత దేశ ఇంధన భద్రతను నిర్ధారించడానికి, చమురు, గ్యాస్ వాణిజ్యంపై దృష్టి పెడతామని ప్రధాని మోడీ అన్నారు 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యమే మా లక్ష్యం ‘ అని మోడీ తెలిపారు. ఈమేరకు పరస్పర ప్రయోజన కరమైన వాణిజ్య ఒప్పందం అతి త్వరలో వస్తుందని ఆశిస్తున్నారు.

# రైతులకు కేంద్రం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

మోడీ బీహార్‌లోని భాగల్పూర్‌లో పర్యటిస్తారని.. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ పద్దతిలో పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తారని కేంద్ర ప్రభుత్వ తెలిపింది. అలాగే.. బీహార్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం భాగల్పూర్‌లో ఏర్పాటు చేసే సభలో పాల్గొని మోడీ ప్రసంగిస్తారు. పీఎం కిసాన్ నిధుల కోసం ఎదురు చూస్తోన్న రైతులకు ఇది ఒక శుభవార్త అనే చెప్పాలి. కాగా, దేశంలో చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక సహాయం చేయడం కోసం 2019లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించింది. ఈ స్కీమ్ కింద అర్హులైన ప్రతి రైతుకు రూ.2 వేల చొప్పున మొత్తం మూడు విడతల్లో ఏడాదికి రూ.6 ఆర్థిక సహాయం అందజేస్తోంది. ప్రత్యక్ష నగదు బదిలీ పద్దతిలో రైతులకు ఖాతాల్లో కేంద్రం నిధులు జమ చేస్తోంది. ఇందులో భాగంగానే.. 2024, అక్టోబర్ 5న 18వ విడత పీఎం కిసాన్ నిధులను రైతుల అకౌంట్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 24న 19 విడత నిధులను రైతుల అకౌంట్లలో వేయనుంది.

# సహకార సంఘాల పాలకవర్గం పదవీకాలం పొడిగింపు

**హైదరాబాద్,14(తెలుగు వెలుగు):** తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గ గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 904 సహకార సంఘాల కాలపరిమితి, 9 డీసీసీబీ ఛైర్మన్ల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాలకవర్గ పదవీకాలానికి ఆరు నెలల ముందే ఎన్నికల ప్రక్రియ మొదలవుతుంది. ఫిబ్రవరి 15 నాటికే గడువు ముగుస్తున్నా ఇంత వరకు రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ నుంచి ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు. ఈ నేపథ్యంలో సహకార సంఘాల పాలకవర్గ గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

కోసం ఆయన చేసిన కృషిని గుర్తించాలని బ్రిటీష్ ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఆయనకు ‘మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్‘ అవార్డును ప్రదానం చేయనుంది. ఈ మేరకు బ్రిటిష్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నట్టు చంద్రశేఖర్ పేర్కొన్నారు. టెక్నాలజీ, హాస్పిటాలిటీ, ఉక్కు, రసాయనాలు, ఆటోమోటివ్ రంగాల్లో యూకేతో పటిష్టమైన, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగించడం టాటా గ్రూప్‌నకు గర్వకారణం. జాగ్వార్ ల్యాండ్ రోవర్, టెట్లీ లాంటి మా ఐకానిక్ బ్రిటీష్ బ్రాండ్లు మాకెంతో గర్వకారణమైనవి. యూకేలోని మా సంస్థల్లో 70, 000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నార‘ని చంద్రశేఖరన్ ట్వీట్ చేశారు. లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, వార్విక్ విశ్వవిద్యాలయం, స్వాన్సీ విశ్వవిద్యాలయంతో సహా బ్రిటన్‌లో ఉన్న గొప్ప సంస్థలతో తాము విద్యా భాగస్వామ్యాలను ఆస్వాదిస్తున్నామన్నారు. తనకు గౌరవనీయ అవార్డు ప్రకటించినందుకు బ్రిటిష్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. చంద్రశేఖరన్ అక్టోబర్2017, జనవరిలో టాటా గ్రూప్ చైర్మన్‌గా నియమితులయ్యారు.

# ఎసిబికి చిక్కిన గచ్చిబౌలి విద్యుత్ ఉద్యోగి

**హైదరాబాద్,14(తెలుగు వెలుగు):** హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఎలక్ట్రిటీ కార్యాలయం ఉద్యోగి అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. అధికారులు సోదాలు నిర్వహించగా గచ్చిబౌలి డివిజన్ ఏడీఈ సతీష్ కుమార్ రూ.70 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఓ పని కోసం వచ్చిన వ్యక్తిని ఏడీఈ సతీష్ కుమార్ లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ క్రమంలోనే శుక్రవారం పక్కా ప్లానింగ్ ప్రకారం సతీష్ కుమార్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

# ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చన్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష‘ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

# వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా..?

(మొదటి పేజీ తరువాయి)

సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా ప్రజల్లో ఆగ్రహం రాగలదన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బ్యాంకర్లకు ఆయన చురకలం టించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు. అయితే మరి వేలకోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం.. వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే బ్యాంకులకు వచ్చే రైతులను గౌరవించాలని బ్యాంకర్లను ఆయన కోరారు.రైతలంటే అడుక్కునే వారు.. బ్యాంకులంటే ఇచ్చే వారు అనే భావనతో ఉండ వద్దని బ్యాంకర్లకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. రైతులంటే ఈ వ్యవస్థను రక్షించేవారని మంత్రి తుమ్మల అభివర్ణించారు. అయినా రైతులకు బ్యాంకులు ఇచ్చిన లోన్ ఎంత.. అందులో వారు ఎగ్గొట్టింది ఎంత శాతమని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బ్యాంకులు ఇచ్చిన వ్యవసాయేతర రుణం ఎంత వాళ్లు ఎగ్గొట్టింది ఎంత ఒక్కసారి పరిశీలన చేసుకోవాలని బ్యాంకర్లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకర్లు మరింత సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు అందించాల్సిన అవసరాన్ని బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లారు. పశు పోషణ, మత్స్యపరిశ్రమ, కృషి ఆధారిత పరిశ్రమలు వంటి రంగాల్లో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, పోషకాహార భద్రతను మెరుగుపరచడం కోసం చిరుధాన్యాల సాగు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. చిరుధాన్యాల ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, నాబార్డ్ ప్రతినిధులు, బ్యాంకింగ్ రంగ ప్రముఖులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

పర్యావరణం దెబ్బతింటదని, నర్సాపుర్ చెరువు కలుషితం అవుతుందని.. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయనే వద్దు అంటే పట్టించుకోవడం లేదన్నా రు. ఇక్కడి ప్రజల కోరిక మేరకు గతంలోనే ఈ పనులను ఆపామని చెప్పుకొచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా వెళ్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్జ్గ÷న్సీ లెక్క చేస్తున్నారని విమర్శించారు. వందల మందిని ఎత్తుకొని పోయి పోలీసు స్టేషన్లలో పెడుతున్నారని.. రాత్రికి రాత్రి పనులు చేసి డంపింగ్ యార్డు ఏర్పాటు చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి దుర్మార్గంగా ప్రవర్తించడం సరికాదన్నారు. గుమ్మడిదల రైతులు అందరికీ ఆదర్శమని.. బంగారం వంటి పంటలు పండిస్తారని తెలిపారు. తక్షణమే డంపు యార్డు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వచ్చాక లగచర్ల భూములు గుంజుకున్నారని..న్యాల్కల్‌లో పచ్చటి పొలాలు గుంజుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గుమ్మడిదలను మరో లగచర్ల చేయకండని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అన్నారని.. ఇందిరమ్మ కాలం నాటి ఎమ్జ్గ÷న్సీని తలపిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఊళ్లలో మంది ఎంత మంది ఉంటే అంత మంది పోలీసులను పెట్టారని.. ఓట్లేసిన పాపానికి ప్రజలను మోసం చేశారంటూ మండిపడ్డారు. రుణమాఫీ, రైతు బంధు, మహాలక్ష్మి, ఇలా అన్నీ మోసమే అని అన్నారు. గుమ్మడిదల రైతుల కోరిక మేరకు డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పకుండా అసెంబ్లీ వేదికగా గుమ్మడిదల ప్రజల తరపున పోరాటం చేస్తామని... ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తామన్నారు. ఎయిర్ ఫోర్స్ వాళ్లు కూడా ఇక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటు చేయొద్దని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని.. అయినా పట్టించుకోవడం లేదన్నారు. టిప్పర్లు, పోలీసులను వెనక్కి తీసుకోవాలని.. ఏర్పాటు నిర్ణయం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కళ్లు తెరవకుంటే తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. చేతిలో అధికారం ఉందని బలవంతంగా పని చేయవద్దన్నారు. రెండు సార్లు హైకోర్టు చెప్పినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. హైకోర్టు ఆదేశాల మేరకు పనులు ఆపాలని, సంగారెడ్డి జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌లను హెచ్చరిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.ద

# ప్రజల రవాణాపర సమస్యలకు పరిష్కారం చూపాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 24 మందికి సభ్యులుగా అధికారిక నియామక పత్రాలు వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. జిల్లాల్లో స్థానిక నాయకత్వం సలహా సూచనల మేరకు నేరుగా మీ వద్దకే నియామక పత్రాలు వచ్చాయని సభ్యులతో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్తగా నియామకైమైన ఆర్టిఏ సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని అభివృద్ధిని ప్రజల సౌకర్యార్థం రవాణా సేవల్లో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రవాణా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలు తదితర అంశాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ వివరించారు. రవాణా శాఖ విధులు మోటారు వాహనాల చట్టం రిజిస్ట్రేషన్ ,పన్ను వసూలు , లైసెన్స్ ,ఫిట్నెస్ , తనిఖీలు ,రోడ్ సేఫ్టీ ,పొల్యూషన్ కంట్రోల్ , మీ సేవా యాప్ ,ఆర్టీఏ ఎం వాలెట్ , నవంబర్ 16 నుండి అమలు చేస్తున్న ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ ,వెహికిల్ స్క్రాప్ పాలసీ గా మార్పు ,ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్ , వాహనాల ట్రాకింగ్ పరికరాలు , ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ , తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటిసారి రవాణా శాఖకు లోగో ఏర్పాటు ,రోడ్డు భద్రత రవాణా శాఖ మొదటి ప్రాధానత్య తదితర అంశాలను ఖిం నాన్ అఫిసియో సభ్యులకు వివరించారు. గతంలో రోడ్ సేఫ్టీ వీక్ ఉండేదని దానిని నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలులో భాగంగా నెల రోజుల పాటు ప్రతి జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారి యూనిసెఫ్ సహకారంతో నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గవర్నర్ చేతుల మీదుగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. రోడ్డు సేఫ్టీ మీద మీ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ,రవాణా శాఖ అధికారి సభ్య కార్యదర్శి గా ఖిం మెంబెర్స్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సబ్యులు నిత్యం ప్రజలతో మమేకమవుతూ రోడ్డు భద్రత లో భాగంగా ప్రయాణికుల ప్రయోజనం చేకూర్చడానికి ప్రమాదాలు తగ్గించడానికి రోడ్డు భద్రత చొరవలు ప్రజా రవాణా సేవలను మెరుగుపరచడం కోసం పని చేయాలి. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా బాధ్యత వచ్చినప్పుడు ప్రజలు జ్ఞాపకం ఉంచుకునేలా పని చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.63 రవాణా శాఖ కార్యాలయాల్లో 31 కార్యాలయాలకు భవనాలు కట్టాల్సి ఉందని ,8 ప్రాంతాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు స్థలాలు ఉన్నాయని ఇతర కార్యాలయాల్లో స్థలాల కోసం జిల్లా కలెక్టర్ ,స్థానిక శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ల్యాండ్ కేటాయించేలా చొరవ తీసుకోవాలని సూచిం చారు. సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని పెంచేలా పని చేయాలన్నారు. వారానికి రెండు స్కూల్ లలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సత్సంబం ధాలు కొనసాగించాలన్నారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట హాస్పిటల్ కి తీసుకెళ్లిన వారికి ఇచ్చే 5 వేల పారితోషికం వారికి అందేవిధంగా చొరవ తీసుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చు కోవాలి సంస్థ కు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ , జెటిసి లు శివ లింగయ్య , చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# రేవంత్ కొడితే ఎలా ఉంటుందో కేసీఆర్‌కు మరోసారి చెప్పాలనుకుంటున్నారా?

(మొదటి పేజీ తరువాయి)

అందుకోసం బీఆర్ఎస్ ఎల్పీ విలీనంపై కన్నేసినట్లు పొలిటికల్ సర్కిల్లో ప్రచారం జరుగుతోంది.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల వివాదం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉంది. ఈ ఎమ్మెల్యేలపై ఎప్పటివరకు చర్యలు తీసుకుంటారో చెప్పాలని స్పీకర్ ను సుప్రీంకోర్టు ఆదేశించడంతో.. ఇక ఉప ఎన్నికలు తథ్యమంటూ బీఆర్ఎస్ వాయిస్ రైజ్ చేస్తోంది. దీంతో..పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల్లోనూ ఓ రకమైన నిస్తేజం కనిపిస్తోంది.బీఆర్ఎస్ దూకుడు పెంచుతున్న నేపథ్యంలో వారికి చెక్ పెట్టేందుకు రేవంత్ తనదైన వ్యూహాల్లో నిమగ్నం అయినట్లు తెలుస్తోంది. పార్టీ ఫిరాయింపు అంశాల్లో ఎలాంటి న్యాయపరమైన అవరోధాలు లేకుండా ఉండేలా..బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేసుకునేలా మంత్రాంగం నడిపిస్తున్నట్లు తెలుస్తోంది.నగరానికి చెందిన ఓ మాజీమంత్రి ద్వారా సంప్రదింపులు కొనసాగుతున్నాయని సమాచారం. మరో 16మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ చేరేతే బీఆర్ఎస్ ఎల్పీ విలీనం ఖాయం..దీంతో గతంలో జరిగిన అవమానానికి ప్రతీకారంతీర్చుకోవడంతోపాటు, సరైన సమయంలో బీఆర్ఎస్ ను దెబ్బతీసినట్లు అవుతుందనే ఆలోచనతో రేవంత్ ఆడుగులు వేస్తున్నట్లు చెబుతున్నారు.

# నోటా వోట్ల శాతంలో క్రమేపీ క్షీణత

(మొదటి పేజీ తరువాయి)

2024’ ప్రకారం, గడచిన మూడు లోక్‌సభ ఎన్నికల్లో నోటా వోట్లలో క్రమంగా క్షీణత ఉన్నది. 2014 లో 1.08 శాతంగా ఉన్న నోటా వోట్లు 2024 ఎన్నికల్లో 0.99 శాతానికి తగ్గాయి. వోట్ల శాతం స్వల్పంగా కనిపించినప్పటికీ, నోటా వోట్ల మొత్తం సంఖ్య, ముఖ్యంగా తక్కువ గెలుపు తేడాలు ఉన్న సీట్ల విషయంలో ఇప్పటికీ గణనీయంగానే ఉన్నది.కొన్ని నియోజకవర్గాల్లో నోటా వోట్లు ఫలితాలను ప్రభావితం చేసి ఉండేవే. రాష్ట్రాల వ్యాప్తంగా నోటా వోట్ల పంపకం గణనీయమైన అంతరాన్ని ప్రదర్శిస్తోంది. ప్రాంతీయ రాజకీయ చిత్రాన్ని, వోటర్ల ప్రాధాన్యాలను, రాజకీయ పాత్ర స్థాయిలను అది ప్రతిబింబిస్తోంది. బీహార్ అత్యధిక నోటా వోట్ల వాటా (పర్సంటేజ్) 2.07 శాతాన్ని నమోదు చేయగా, దాద్రా నగర్ హవేలి, దామన్ డయ్యూ 2.06 శాతం, గుజరాత్ 1.58 శాతంతోఆ తరువాతి స్థానాల్లో నిలిచాయి. అందుకు భిన్నంగా నాగాలాండ్ కేవలం 0.21 శాతంతో నోటా వోట్ల అత్యల్ప వాటాను నమోదు చేసింది. రాష్ట్రంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల పట్ల ప్రాధాన్యాన్ని లేదా బలమైన సమీకరణాన్ని అది సూచిస్తోంది. రాష్ట్రాల వ్యాప్తంగా అటువంటి భిన్న సరళులను రాజకీయ పోటీ, ప్రాంతీయ పార్టీల ప్రాముఖ్యం, ఒక్కొక్క ప్రాంతంలో మొత్తంగా వోటర్ల ప్రాథమ్యం వంటి అంశాలు ప్రభావితం చేసి ఉండవచ్చు. ఆ అంతరం విభిన్న మార్గాలను ఎత్తిచూపుతోంది. ఎన్నికల ప్రక్రియతో వోటర్ల ప్రమేయం, ఒక అభ్యర్థిని ఎంచుకోవడంలో క్రియాశీలకంగా పాల్గొనడం లేదా నిరసన లేక అసమ్మతి సూచనకు ఒక సాధనంగా నోటా వినియోగం ద్వారా వారి ప్రాధాన్యాల వ్యక్తీకరణను అది ప్రతిబింబిస్తోంది. 2013లో ప్రవేశపెట్టగా, ఇవిఎంలపై నోటా ఆప్షన్‌కు నల్ల క్రాస్‌తో ఒక బ్యాలట్ పత్రం రూపంలో సొంత చిహ్నం ఉంది.సుప్రీం కోర్టు 2013 సెప్టెంబర్‌లో ఒక ఉత్తర్వు జారీ చేసిన అనంతరం వోటింగ్ ప్యానెల్‌పై చివరి ఆప్షన్‌గా ఇవిఎంలపై నోటా మీటను ఇసి చేర్చింది. సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వుకు ముందు, ఏ అభ్యర్థికీ వోటు వేయకూడదనుకునే వారికి ఫార్మ్ 49ఒను పూర్తి చేసే ఆప్షన్ ఉండేది. అయితే, 1961 నాటి ఎన్నికల నిర్వహణ నిబంధనా వళిలోని 49ఒ నిబంధన కింద పోలింగ్ కేంద్రంలో ఆ ఫారమ్‌ను నింపడం వోటర్ గోప్యతకు భంగం కలిగినట్లు అయ్యేది. అయితే, వోటింగ్ సమయంలో నోటా ఆప్షన్‌ను మెజారిటీ వోటర్లు వినియోగిం చుకున్నట్లయితే, తిరిగి ఎన్నికలు నిర్వహించాలని ఇసిని ఆదేశించడానికి సుప్రీం కోర్టు నిరాకరించింది.

# చట్ట రీతిపై శాసనవ్యవస్థను కోర్టులు ఆదేశించజాలవు



**న్యూఢిల్లీ,14(తెలుగు వెలుగు):** ఒక నిర్దిష్ట రీతిలో చట్టం చేయవలసిందిగా శాసనవ్యవస్థను న్యాయస్థానాలు ఆదేశించజాలవని సుప్రీం కోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. ఢిల్లీ హైకోర్టు నిరుడు ఫిబ్రవరిలో జారీ చేసిన ఒక ఉత్తర్వుకు వ్యతిరేకంగా దాఖలైన ఒక పిటిషన్‌ను విచారిస్తున్న సుప్రీం కోర్టు న్యాయమూర్తులు బి ఆర్ గవాయ్, అగస్టీన్ జార్జి మాసీహ్‌తో కూడిన ధర్మాసనం ఆ వ్యాఖ్య చేసింది. ఈ అంశంపై ఒక పిల్‌పై ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వు జారీ చేసింది. సుప్రీం కోర్టు బెంచ్ పిటిషన్ విచారణకు నిరాకరిస్తూ, ‘ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకున్న తరువాత పార్లమెంట్ కొత్త చట్టంతో వచ్చింది. రిట్ న్యాయ పరిశీలనలో హైకోర్టులు గాని, సుప్రీం కోర్టు గాని ఒక నిర్దిష్ట పద్ధతిలో ఒక చట్టం చేయవలసిందిగా శాసనవ్యవస్థను ఆదేశించజాలవు’ అని వ్యాఖ్యానించింది.



## శ్రీ సూర్యనారాయణ ధనలక్ష్మీ సమేత ధన్వంతరి దేవాలయం జగిత్యాల

**తెలుగు వెలుగు, జగిత్యాల ఫిబ్రవరి 14:** ఈరోజు శ్రీ ధనలక్ష్మి దేవి మహిళా సమితి వారు కుంకుమ పూజ మరియు లలితా సోత్ర పారాయణం చేశారు.ప్రతి శుక్రవారం శ్రీ సూర్యనారాయణ సహిత ధనలక్ష్మి సమేత ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు జరుగును మరియు లలితా సోత్ర పారాయణ జరుగును.మహిళా మణులు అధిక సంఖ్యలో హాజరు కాగలరు ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ వడ్లగడ్డ రాజన్న ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నల శ్రీనివాస్ పూజారి సిహెచ్ విష్ణు మరియు మహిళా సమితి సభ్యులు వోడ్నాల లత,వడ్లగడ్డ స్వాతి,భారతాల గీత,శిరీష, శోభారాణిలక్ష్మీ,అర్చన,సుజాత, సంధ్యారాణి,అన్నపూర్ణ భారతి తదితరులు పాల్గొన్నారు.

## 19న పెన్షన్, జిపిఎఫ్ అదాలత్: కలెక్టర్ పి ప్రశాంతి




**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** ఫిబ్రవరి 19 (బుధవారం) తూర్పు గోదావరి జిల్లా కు చెందిన పెన్షన్ కేసులు, జీపీఎఫ్ కేసులను సమీక్షించడానికి పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రపదేశ్ అకౌంటెంట్ జనరల్ విభాగం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో ఉదయం 10 గంటలకు జిల్లా పరిధిలోని పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు, డ్రాయింగ్ అండ్ పంపిణీ అధికారులు వారి కార్యాలయాల్లో, శాఖల పరిధిలో పెండింగ్ లో ఉన్న పెన్షన్ కేసులు, అనుబంధ సమస్యల వివరాలతో హాజరుకావాలన్నారు. పెండింగ్ లో ఉన్న పెన్షన్స్, జిపిఎఫ్ కేసులను సమీక్షించి పరిష్కరించే లక్ష్యంతో ఈ కార్యక్ర మానికి రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ%డ%ఇ), అధ్యక్షత వహిస్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా ట్రెజరీ అధికారి ఎన్ సత్యనారాయణ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు.

## లోకల్ బాడీ ఎలక్షన్‌లలో సిపిఐ పోటీ చేస్తుంది

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివ పేట: త్వరలో జరిగే స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటీసీ ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గం లో పార్టీ బలంగా ఉన్న చోట అభ్యర్థులు పోటీ లో ఉంటారని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు షఫీ అహ్మద్ అన్నారు. శుక్రవారం సదాశివ పేట లోనీ సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు షఫీ అహ్మద్ మాట్లాడు తూ ర్యాశన రేషన్ కార్డ్ ల కోసమ్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన లో దర?ఖాస్తులు తీసుకొని, మొన్న మల్లి ప్రజలనుండి రేషన్ కార్డు లకు దరఖాస్తులు స్వీకరించి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరయింది కాదన్నారు. మల్లీ ఇప్పుడు మీ సేవా లో రేషన్ కార్డు అప్లికేషన్స్ మల్లీ పెట్టాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తాజుద్దీన్, యాదమ్మ , రమేష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.




## యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ రాణి






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** శుక్రవారం ICCలోని సమావేశ మందిరం లో మాదక ద్రవ్యాల నిర్మూలన నార్కోటెక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు లోనవ్వకుండా దూరంగా ఉండాలని ఆదిశగా అనుబంధ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. గంజాయి సాగు చేస్తే శిక్షకు గురవుతారని రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ అమ్మే వారి గురించి పౌరులు తమ బాధ్యతగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.బస్సు లు,వాహనాలను తనిఖీ చేయాలని, సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘా వేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై జిల్లాలో పాఠశాలు, కళాశాలల్లో, గ్రామాల్లో వివిధ రకాల ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జీవితంలో స్థిర పడాల్సిన సమయంలో దురలవాట్లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, రాబోయే భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ చంద్, సంగారెడ్డి డిఎస్పి సత్తి గౌడ్, వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, వైద్య శాఖ, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రైవేటు కళాశాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కిట్ల పంపిణీ





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ క్యాంపస్ బాలానగర్ లో, క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 10 వ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సన్నదం కోసం పరీక్షల కిట్ (జామెట్రీ బాక్స్, ప్యాడ్, పెన్నులు) ను విద్యార్థులకు అందచేసిన గౌరవ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఈ సందర్భంగా నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ, భారత దేశ స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని , మన్యం ప్రజలలో విప్లవ బీజాలు నాటి ప్రజలను చైతన్య పరిచి స్వతంత్ర సంగ్రామంలో పాల్గొనేలా చైతన్య పరిచిన మహానుభావుడు అల్లూరి అని, క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సన్నదం కోసం పరీక్షల కిట్ (జామెట్రీ బాక్స్, ప్యాడ్, పెన్నులు) అందించడం చాలా గొప్ప విషయం అని, క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు కొనియాడారు, అదేవిధంగా భారత దేశ స్వాతంత్రము కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు అని, అల్లూరి సీతారామరాజు 22 ఏళ్ల చిన్న వయసుల్లోనే మన్యం ప్రజలను కలుపుకుని బ్రిటీషు పాలనను ఎదిరించిన గొప్ప యోధుడని, సాయుధ పోరాటం ద్వారా మాత్రమే భారతదేశానికి బ్రిటిష్ పాలన నుంచి విముక్తి లబిస్తుందని నమ్మి. తెల్లదొరల పైకి విల్లు ఎక్కుపెట్టిన ధీరుడు అని అతి చిన్ని వయసులోనే బ్రిటిషర్లను 2 సంవత్సరాలు కంటిమీద కునుకు లేకుండా చేసి గడగడలాడించిన అల్లూరిని తుపాకులతో కాల్చి చంపుతున్న వందేమాతరం అనే నినాదించిన గొప్ప మహనీయుడు అని, అయన జీవితం ఎంతో మందికి ఆదర్శప్రాయం అని , ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన గొప్ప వ్యక్తి అని, ఆయన అడుగు జాడలలో యువత నడవాలని నార్నె శ్రీనివాసరావు గారు పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని, మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, సమాజం కు మరింత మంచి పేరు తీసుకురావాలని, మీరు ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రాబోయే పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి మార్కులు సాధించి, ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు విద్యార్థులకు తెలియచేసారు.పాఠశాల జితేందర్ వారి సిబ్బంది మరియు క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు సుధీర్ వర్మ, చైతన్య కృష్ణంరాజు, రాము, వినయ్, గౌతమ్, సాయి సునీత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదర్శ అనాధాశ్రమంలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మోతీ నగర్ జనసేన పార్టీ నాయకుడు డ్రైవ్ దుట్టా రాఘవమ్మ ఇంటిగ్రిటి వాల్టరీ ఇవ్వాల్యున్ సంస్థ చైర్మన్ దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో శ్రీ ఆదర్శ్ ఫౌండేషన్ అనాధాశ్రమం వారికి కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతుల మీదుగా నిత్యవసర వస్తువులు, సరుకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతు సేవా దృక్పథం ఇటువంటి మంచి కార్యక్రమం చేసిన ఠాగూర్ కి వారికి సహకరించిన మిత్రబృందమునకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు ఎన్ . నాగేంద్రబాబు ,కొల్లా శంకర్ వేముల మహేష్ ,పసుపులేటి ప్రసాద్, కలిగినీడి ప్రసాద్ , పోలే బోయిన శ్రీనివాస్ ,నర్సింగ్ రావు , శ్రీలత, నాగరాజు, శేషు కుమారి, వాసవి, శీరీస, విజయ్ కుమార్, కమ్మలి నాని, అశోక్ గాంధీ, రాధాకృష్ణ, పాండు రంగరావు, పడాల ప్రసాద్, వెంకన్న, స్వామి రాజు, వీరయ్య, మల్లికార్జున, సుజాత, శిరీష , దైవా తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లలు దాటిన ఏనుగు సుదర్శన్ రెడ్డి సేవలు...

**• దాతృత్వం ఆపదలో అండగా: మేడ్చల్ వైఎస్ఆర్**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** మహా కుంభమేళాకు వెళ్ళి వస్తూ తిరుగుప్రాయణంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్‌పుర్ సిహెూరా ప్రాంతంలో సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్‌లో వచ్చి హైదరాబాద్ నాచారానికి చెందిన యాత్రికులు ప్రయాణిస్తున్న మినీ బస్సును ఢీకొన్న ఘటనలో 8 మంది దుర్మరణం చెందడం జరిగింది,కుంభమేళా నుండి తిరుగుప్రయాణంలో వస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి గారికి ఘటన గురించిన వివరాలు తెలిసి హుటాహుటిన సిహెూరా ఆసుపత్రికి చేరుకొని మృతదేహాల తరలింపు,క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవల అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేసులను సత్వరమే పరిష్కరించాలి: మెదక్ డిఎస్పి డి ప్రసన్నకుమార్



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 14:** కేసులను సత్వరమే పరిష్కరించాలని మెదక్ జిల్లా డిఎస్పి ప్రసన్నకుమార్ ఆదేశించారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించి సిబ్బందితో మాట్లాడి కేసుల వివరాలు తెలుసుకున్నాడు.. పెండింగ్ కేసులను సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.. పెద్ద శంకరంపేట మండల వ్యాప్తంగా కేసుల వివరాలపై పలు రికార్డులను పరిశీలించి ఆరా తీశారు.. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని సిబ్బంది కి సూచించారు.. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ఎస్ ఐ శంకర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలందించే ఆర్ఎంపీ పిఎంపిలను ప్రభుత్వం గుర్తించాలి.

**• ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి • పెద్ద శంకరంపేట మండల నుండి భారీగా ఆర్.ఎం.పి పీఎంపీ.సీపీ లు తరలిరావాలని పిలుపు • జీవో నెంబర్ 1173/2009 ప్రకారం కమ్యూనిటీ పారామెడిక్స్‌గా గుర్తించాలి..**



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 14:** గ్రామీణ ప్రాంతాల్లో బస్తీల్లో ఆర్ఎంపి పీఎంపీ సీపీ ల సేవలను ప్రజల ఆరోగ్యం కాపాడటానికి ఎంతో దోహదపడుతున్నాయి.. ఎన్నికల్లో ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వైద్యుల సమస్యలపై వెంటనే పరిష్కరించాలంటూ గ్రామీణ వైద్య ఆత్మగౌరవ సభ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద తమ సమస్యల పరిష్కారానికి ఉమ్మడి ఆర్ఎంపి జేఏసీ పిలుపునిచ్చింది.. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవో నెంబర్ 429 ప్రకారం 14 మంది కమిటీలు ఏర్పాటు చేసి అన్ని అంశాలు చర్చించి రాష్ట్రవ్యాప్తంగా 13వేల ఆర్ఎంపి పి.ఎం.పి లకు కమ్యూనిటీ పారామెడికల్గా శిక్షణ ఇచ్చారు.. మిగిలిన వారు చాలామంది శిక్షణ కోసం ఎదురుచూస్తున్నారు.. రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ప్రభుత్వం మార్పు తెలంగాణ ఉద్యమంలో ఈ ప్రక్రియ మొత్తం స్తంభించింది.. గ్రామీణ వైద్యులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల జీవితాల బాగుపడతాయని తమకు గుర్తింపు దక్కుతుందని ఆశతో జై తెలంగాణ అంటూ రాష్ట్ర సాధనలో చురుకుగా పాల్గొని తెలంగాణ సాధన కోసం కృషి చేశారు.. ప్రత్యేక రాష్ట్రంలో గ్రామీణ వైద్యులకు న్యాయం జరగకపోగా తీవ్ర నిర్లక్ష్యంతో అన్యాయానికి గురవుతున్నారు.. శిక్షణ పొందిన 13వేల మంది కమ్యూనిటీ పారామెడికల్ కు వెంటనే సర్టిఫికెట్లు జారీ చేయాలని మిగిలిన వారందరిని ఆరుమాసాల శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కోరుతున్నారు.. ప్రభుత్వం స్పందించకపోతే తమ డిమాండ్ల పరిరక్షణకై ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. గ్రామీణ వైద్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుజ్జరి అనిల్ కుమార్. అధ్యక్షుడు రాఘవులు. మరియు శ్రీనివాస్.ఫణి కుమార్. మైపాల్. రవీందర్. రమేష్.రంజిత్ మరియు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో విద్యుత్ అధికారి

**• ఏసీబీకి పట్టుబడ్డ గచ్చిబౌలి ఏడిఈ సతీష్ కుమార్**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** అడ్డదారుల సంపాదించాలని ఒకేసారి కోటీశ్వరులు కావాలన్నా ఆలోచనలతో ఓ అధికారి అవినీతికి పాల్పడి అడ్డంగా బుక్కయ్యాడు గచ్చిబౌలి విద్యుత్ కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించారు. 75 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కిన ఏ డి ఈ సతీష్ కుమార్. ట్రాన్స్ ఫార్మర్ మంజూరు కోసం ఏడిఈ సతీష్ కుమార్ 75 వేల రూపాయలు డిమాండ్ చేయగా వినియోగదారుల నుండి ముందే 25 వేల రూపాయలు తీసుకున్నారు. శుక్రవారం రోజు మరో 50 వేల రూపాయలు తీసుకుంటున్న ఏడిఈ సతీష్ కుమార్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలంగాణ తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# తెలంగాణకు విద్యాశాఖ మంత్రిని నియమించేది ఎప్పుడు....?

- విద్యారంగాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ
- పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నర్సింహారావు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి వరంగల్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర కాలం గడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం మంత్రిని నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసి, కేసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడని పి.డి. యస్.యు. రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నర్సింహారావు లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ బిల్డింగ్ వద్ద పి.డి.యస్. యు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కంపాటి పృద్వి,బి. నరసింహారావులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయిందని ఎటువంటి పట్టింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటున్నది అని వారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఒకపక్క గురుకుల విద్యాలయాల లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు మరణిస్తుంటే మరోపక్క ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలో అర కొర సౌకర్యాలు, అధ్యాపకుల లేమి, మంచినీరు సమస్య, సరిపోనీ తరగతి గదులు, శిధిలావస్థలో బిల్డింగులు, అద్దె భవనాల్లో విద్యాసంస్థల నిర్వహణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు సంక్షోభంలో కూరుకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ విద్యాసంస్థల నిర్వహణకు, ఉద్యోగుల జీతపత్యాలకు కూడా సరిపోని స్థితి నెలకొన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేందుకు తీసుకువచ్చిన యు.జి.సి. నూతన ముసాయిదా- 2025 ను రద్దు చేయాలని, అమెరికాలో భారతీయ పౌరులపై డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం కొనసాగిస్తున్న అమానవీయ దుశ్చర్యాలను, అక్రమ అరెస్టులను మోడీ ప్రభుత్వం ఖండించి, భారతీయ విద్యార్థులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి ఉద్యమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.యస్.యు. రాష్ట్ర నాయకులు కావ్య, పి.అనూష, కె.యు. కన్వీనర్ బాలు, శ్రీజ, సాధన, గణేష్, చారి, వంశీ, వినయ్, పవన్ కళ్యాణ్, గని, యాదగిరి, హరికృష్ణ, రాజశేఖర్, సాయి, నాగరాజు, వెంకటేష్, రాకేష్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ ఏర్పాటు వ్యతిరేకిస్తు నిరసన

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలో డంప్పింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తు నిరసన చేస్తున్న రైతులకు స్థానికులకు, మాజీ మంత్రివర్యులు హరీష్ రావు తో కలసి మద్దతు తెలిపిన సంగారెడ్డి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ ...చింత ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రజల కోరిక మేరకు గత ప్రభుత్వంలోనే పనులను ఆపారు... కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మొండిగా వెళ్తుంది. రాత్రికి రాత్రే పనులు చేసి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసే కుట్ర చేస్తున్నారు...ప్రజల అభిప్రాయాన్ని పక్కన పెట్టి దిర్మార్గంగా ప్రవర్తించం సారి కాదు.తక్షణమే డంపింగ్ యార్డ్ పనులు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న.

## పటేల్ కుంట పార్కు అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రోజా దేవి..



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజక వర్గం వివేకానంద నగర్ డివిజన్ లో గల పటేల్ కుంట పార్క్ లో జరిగే అభివృద్ధి పనులను, మరియు వెంకటేశ్వర నగర్ పీజేఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర సివరేజ్ పనులను హెచ్ఎండిఏ మరియు హెచ్ఎమ్డబ్ల్యూఎస్, ఎస్ బి అధికారులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పటేల్ కుంట పార్క్ లో సెప్టిక్ ట్యాంక్, క్యాంటీన్ షెడ్, వాకింగ్ ట్రాక్, పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. హెచ్ఎండిఏ డి ఈ రామారావు, ఏ ఈ నైన శ్రీ, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రియాంక సీనియర్ సిటిజన్ సభ్యులు, స్థానిక నాయకులు పడిగేశ్వరరావు, చెన్నారావు, పర్వతాల సతీష్ కుమార్, మూకయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జాబితాపూర్‌లో పుల్వామా వీర జవాన్లకు కొవ్వతులతో నివాళులు



**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** జగిత్యాల రూరల్ మండలం పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో జాతీయ నాలుగు సింహాల ప్రధాన కూడలి వద్ద శుక్రవారం నిత్య జనగణమన నిర్వాహకుల ఆధ్వర్యంలో పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్ల చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు.40 మంది వీర జవాన్లను పొట్టన పెట్టుకున్నారని గుర్తు చేశారు.దాడి జరిగి 6 ఏండ్లు గడిచిందన్నారు. అమరుల త్యాగాలను గుర్తు చేశారు. చర్లపల్లి మల్లేశం, నక్క వెంకటేష్, తడగొండ సంతోష్, పరమళ్ళ మల్లేష్, సట్టా శేఖర్, మోటూరి మహేష్ తదితరులు ఉన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** జగిత్యాల రూరల్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఓడ్డం తిరుమలేష్,గత సోమవారం పొలం పనులు ముగించుకొని వస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు.మెదడులో రక్తనాళాలు గడ్డకట్టి జగిత్యాలలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మరణించాడు. మృతునికీ భార్య కుమారుడు ఉన్నారు.

## న్యాయమూర్తిపై జరిగిన దాడికి నిరసనగా కూకట్పల్లి భారత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధుల బహిష్కరణ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రంగారెడ్డి జిల్లా కోర్టు హాలులో న్యాయమూర్తి పై గురువారం జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ కూకట్పల్లి బార్ అసోసియేషన్ఆధ్వర్యంలో న్యాయ వాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కోర్టు బార్ సోసియేషన్ ఉపాధ్యక్షులు నటరాజు, ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్ గౌడ్ జాయింట్ సెక్రెటరీ యాదయ్య, కోశాధికారి ఖలీల్ పాషా, మహిళా ప్రతినిధి సదాలక్ష్మి, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, భార్ సోసియేషన్ మాజీ అధ్యక్షులు అర్చన పెల్లి ప్రకాష్ రావు, శ్రీనివాస్ రెడ్డి, జాకీర్ హుస్సేన్ ,అఖిలేష్, సీనియర్ న్యాయవాది కేసాని సురేష్ బాబు, శేఖర్ బాబు, హర్షవర్ధన్ తోపాటు పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్‌పల్లి సర్కిల్ నూతన సీఐ గా బాధ్యతలు తీసుకున్న రాజేష్ ని బాలాజీ నాగర్ సెక్టార్ ఎస్ఐ లుగా బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరావు ని కూకట్‌పల్లి నియోజికవర్గం యుత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కలికోట శంకర్ బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్ ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి సలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేసారు. ఈ కార్యక్రమములో కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రవణ్,ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వరూప గౌడ్, బండి సుధ, ఎండీ అక్బర్, శ్రీకాంత్ ముదిరాజ్, పండు ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండీ. జంగీర్,బాలాజీనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుల్తాన్,అంజి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు శంకర నాయక్,బాలయ్య, వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన ఆదే మోహన్, అదే రాజేందర్, అరె రాజిరెడ్డి, బత్తిని ముత్తయ్య ల గురువారం పశుగ్రాసం, పశువుల కొట్టం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరగి అదే మోహన్ ఆవు దూడ గుడిసె పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వారిని సంమర్శించారు.అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారికి తగిన పరిహారం పై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారిశెట్టి సూర్యప్రకాశ్ అమ్మ సుశీల ఇటీవల మరణించగా వారి కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ అంకం సతీష్,చిత్తారి మల్లారెడ్డి, అరిగెల మహేష్,నాగులపల్లి రవి, అనుపురపు రాజ గౌడ్,ఎగోలపు శ్రీను, జాగిరి వినోద్, దొనకొండ అశోక్, నలువాల రాజన్న,సట్ట జలపతి, గుడ్ల లక్ష్మీనారాయణ, కుమార్, కందుల శేఖర్, తాండ్ర జగదీశ్,అనుమల్ల విజయ్, అరె లింగారెడ్డి,ధర్మారం మాజీ సర్పంచ్ బుర్ర నారాయణ గౌడ్, మాజీ యం పి టిసి గిద్దె శంకర్,దనేశ్వర్ రావు, తదితరులు ఉన్నారు

## మందకృష్ణ కలిసిన బుడగ జంగం సభ్యులు

- తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగం జన సంఘం ఆధ్వర్యంలో సమావేశం



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగం జన సంఘం ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ తో సమావేశం ఏర్పాటుచేసి గత 4వ తేదీన కుల వర్గీకరణ విషయంలో మా బేడ బుడగ జంగం కులాన్ని ఏ గ్రూపులో చేర్చినందుకు సంతోషిస్తున్నామని 1%ఒకటో శాతం ఇచ్చినందున బాధాకరం కాని మాకు 3%మూడో శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరడమైనదని సంచారజాతులుగా గుర్తించినారు కాని విద్య పరంగా ఉద్యోగపరంగా ముందున్న మన్నె, పంబాల , కులాన్ని ఇందులో చేర్చినారని వీరిని గ్రూపు ఒకటిలో నుండి తీసివేయాలని వారినీ గ్రూపు (3)లో చేర్చి మాకు న్యాయం చేయాలని, సంచార జాతులైన కులాలను ఏ. గ్రూపులో చేర్చగలరని మనవి. మాకు 3%మూడో శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడమైనదని అన్నారు. అదేవిధంగా తెలంగాణ గవర్నమెంట్ 2011జనాభా ధమాస ప్రకారం వర్గీకరణ చేసినదని కాబట్టి మా సంచార జాతులకు నష్టం జరిగే అవకాశం ఉన్నది కాబట్టి అదేవిధంగా 2024 కులదరణ ధమాస ప్రకారము వర్గీకరణ జరిగినట్టయితే మా సంచార జాతులకు ఎంతో మేలు జరుగుతుందని మేము తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు. సిరిపాటి వేణు, ప్రచార కార్యదర్శి. వానరాశి గిర్ని వెంకటి, జనరల్ సెక్రటరీ . పత్తి భాష శివ, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు. పస్తం దేవుడు కుమార్, కప్పెర జంగయ్య, పత్తి మహేష్, పత్తి రవి, రేవల్లే రాంబాబు, కడమంచి భాస్కర్, కొండపల్లి సమ్మయ్యలు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ చెరువు సుందరీ కరణ,గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు సుందరికరణ పనులలో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్లమ్మ చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, గుర్రపు డెక్క తొలగింపు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. గుర్రపు డెక్క తొలగింపు ద్వారా దోమల బెడద తగ్గునని అన్నారు. అదేవిధంగా చెరువు సుందరికరణలో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంటమాలజీ సిబ్బందితో కలిసి దోమల నివారణ కొరకు ఎం ఎల్ ఓ ఆయిల్ బాల్స్ ను చెరువులో వేశారు. ఆయిల్ బాల్స్ ను చెరువులో వేయడం వల్ల లార్వ దశలోనే దోమలు మృతి చెందుతాయి కాబట్టి వ్యాప్తి జరగకుండా నియంత్రించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, మురళి, ఎంటమాలజి సూపర్వైజర్ డి.నరసింహులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రదాడిలో అమరులైన వీర సైనికులకు ఘన నివాళి

### - సంగారెడ్డిలో సంయుక్త స్కూల్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ర్యాలీలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ DCMS చైర్మన్ శివకుమార్ గారు పాల్గొన్నారు... జాతీయ జెండాలను పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ఘటన జరిగి ఆరేళ్ళు పూర్తి అయిన సందర్భంగా వారిని స్మరించుకున్నారు. జవాన్ల అత్యున్నత త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోలేనిదని చింత ప్రభాకర్ అన్నారు. కార్యక్రమంలో మాజీ TNGOS రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, కూన వేణు, శ్రీధర్ మహేంద్ర, ఆర్ వెంకటేశ్వర్లు, పెరమళ్ళ నర్సింలు సంయుక్త స్కూల్ సిబ్బంది ఉన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ జెడ్పీ చైర్ పర్సన్



**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన ఆదే మోహన్, అదే రాజేందర్, అరె రాజిరెడ్డి, బత్తిని ముత్తయ్య ల గురువారం పశు గ్రాసం, పశువుల కొట్టం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరగి అదే మోహన్ ఆవు దూడ గుడిసె పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వారిని పరామర్శించి అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారికి తగిన పరిహారం పై ప్రభుత్వ నుండి ఆర్థిక సాయం అందేలా చూస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చిత్తారి స్వప్న శ్రీనివాస్, మారిశెట్టి రాజు, అచ్చనూరి మధు, స్వామి రెడ్డి, బొమ్మ కంటి రంజిత్, తిరుపతి,జలంధర్, చిత్తారి సురేష్, ఉన్నారు.

## ఆరేపల్లి పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

**కొడిమ్యాల:ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** కొడిమ్యాల మండలంలోని ఆరేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్థానిక సంస్థల క్షేత్ర పర్యటనలో భాగంగా వివిధ స్థానిక సంస్థలైన పోస్ట్ ఆఫీస్,ఎమ్మార్వో,ఎంపీడీఓ కార్యాలయాలను మరియు పోలీస్ స్టేషన్ ను సందర్శించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారపల్లి శ్రావణి మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న స్థానిక సంస్థల లో మనకు లభించే సేవలను పిల్లలకు ప్రత్యక్ష అనుభవం ద్వారా వివరించడం వల్ల వారి నిజ జీవితంలో వారి సమస్యలను పరిష్కరించుకోవడానికి ఉపయుక్తంగా ఉంటుంది అని వివరించారు. విద్యార్థుల ఆసక్తిని గమనించిన వివిధ సంస్థల అధికారులు పిల్లల ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానం ఇస్తూ వారి పని తీరుని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రావణి, ఉపాధ్యాయురాలు తేజశ్రీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

**● 8 మంది ఎంపీలు ఇద్దరు మంత్రులు ఉన్న రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు ● వచ్చే రాష్ట్ర బడ్జెట్లో బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి ● రైతులందరికీ రైతు రుణమాఫీ రైతు భరోసా ఇవ్వాలి ● అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి ● సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 14:** కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని, ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు ఈరోజు కల్హేర్ మండలానికి వచ్చిన సందర్భంగా సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ 50 లక్షల 63 వేల కోట్ల తో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపడితే ఏ ఒక్క విభజన హామీలు అమలకు నోచుకోలేదని అన్నారు రాష్ట్రం నుండి 8 మంది బీజేపీ ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైయారు అని అన్నారు. రాష్ట్రానికి న్యాయం జరిగేలా బడ్జెట్లో సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే రాష్ట్ర బడ్జెట్లో నారాయణఖేడ్ అందోల్ జహీరాబాద్ సంగారెడ్డి ప్రజలకు ఉపయోగపడే బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని అన్నారు రైతు రుణమాఫీ కానీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని అన్నారు రైతు భరోసా వెంటనే అర్హులైన రైతులందరికీ డబ్బులు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆరు గ్యారంటీల అమలు నత్తనక్క నడుస్తుందని వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని అన్నారు రైతుల భూ సమస్యలను భూమాత చట్టంతో వెంటనే పరిష్కారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పెన్షన్లు అరులైన వారందరికీ ఇవ్వాలని అన్నారు లేనిపక్షంలో ప్రజల సమీకరించి పోరాడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు దత్తు బాబురావు శ్రీనివాస్ భూమయ్య మల్లేష్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాల కల్పించాం

**● ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**● మొదటి ప్రాధాన్యత ఓటువేసి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి ● జగిత్యాల సమావేశంలో జీవన్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్ పిలుపు..**





**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా శుక్రవారం జగిత్యాలలోని పొన్నాల గార్డెన్లో పట్టభద్రులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే దాదాపు 56 వేల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందన్నారు.గత 10 ఏళ్ల బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగాలు కల్పించిన పాపాన పోలేదని విమర్శించారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ గడపగడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి మన ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు వివరించి పట్టభద్రుల ఓట్లు అడగాలని సూచించారు.గత ఎన్నికల్లో ఎలా కష్టపడ్డారో అదే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం మనందరం కష్టపడి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను, నాయకులను వారు కోరారు.ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రతిష్టను ఇనుమడింపజేయడానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నా గెలుపు నాంది కావాలనిచెబుతూ , మొదటి ప్రాధాన్యత ఓటు వేసినన్ను ఎమ్మెల్సీగా గెలిపించాలని పట్టభద్రులను నరేందర్ రెడ్డి కోరారు.విద్యా హాబ్ గా మారుస్తానని, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల కోసం కృషి చేస్తానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# కూకట్పల్లి మూసాపేటలో అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి కొరడా....

**● మూసాపేట్ సర్కిల్‌లో 5 బిల్డింగులను సీజ్ చేసిన అధికారులు**

**● అక్రమ నిర్మాణ దారులపై కేసు నమోదు**

**● నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే చర్యలు తప్పవు.. అధికారుల హెచ్చరిక**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మూసాపేట్ సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన 5 బిల్డింగులను జిహెచ్ఎంసి అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలోని వసంత నగర్ లో మూడు అక్రమ నిర్మాణాలను భగత్ సింగ్ నగర్ లోని మరో రెండు అక్రమ నిర్మాణాలను సీజ్ చేసి నిర్మాణదారులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి అధికారులు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు నిర్మిస్తే చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. భవన నిర్మాణదారులు తీసుకున్న అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే చర్యలు తప్పవని సూచించారు. అక్రమ నిర్మాణదారులకు ముందస్తు నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించకపోవడంతో భవనాన్ని సీజ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలో పలుచోట్ల నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు.




## శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు రావలసిందిగా చేరి సతీష్ రెడ్డిని ఆహ్వానించిన తెలంగాణ గిరిజన సంఘం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ గిరిజన సంఘం కూకట్పల్లి జోనల్ కమిటీ వారి ఆధ్వర్యంలో శనివారం నాడు ఏర్పాటుచేసిన శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలకు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి హాజరు కావాల్సిందిగా నిర్వాహకులు ఆహ్వానించారు. కెపిహెచ్బి కాలనీలోని షేరి సతీష్ రెడ్డి కార్యాలయంలో కమిటీ సభ్యులతో సతీష్ రెడ్డి మాట్లాడుతూ మీరందరూ కూకట్పల్లి కెపిహెచ్బి బాలాజీ నగర్ లో నివాసితులుగా ఉంటున్న మన సీఎం జిల్లా వాసులుగా మీ అందరికీ మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని వారికి మాట ఇచ్చారు. గతంలో కాంగ్రెస్ గవర్నమెంట్ రావడానికి ఎస్టీ సామాజిక వర్గం ఎంతో ద్రోదం చేసిందని సతీష్ రెడ్డి కొనియాడారు.

## వసుంధర హాస్పిటల్ సమీపంలో ఫిజ్జి స్కూల్ లైన్‌లో ఒరిగిన విద్యుత్ స్తంభం...

**● ఎమ్మెల్యే ఆదేశించిన నిద్ర వీడని విద్యుత్ అధికారులు..**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లిలోని వసుంధర హాస్పిటల్ సమీపంలో గల కిడ్జి స్కూల్ లైన్ లో ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం ఒకవైపుకు ఒరిగింది. పక్కన వివాహ వేడుక జరుగుతున్న కూడా అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. ఈ విషయమై స్థానికులు కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే ఒరిగిపోయిన విద్యుత్ పోరును వెంటనే మార్చాలని అధికారులను ఆదేశించినా అధికారులు మొద్దు నిద్రతో నిర్లక్ష్యం వహించడంతో ఒరిగిన విద్యుత్తు స్తంభం బరువుకు పక్కనే ఉన్న చెట్టు కూలి పక్కన ఉన్న స్తంభాలు కులాయి. ప్రమాద భరితంగా మారిన విద్యుత్ పోల్ను గుర్తించి ఇప్పటికీ అయిన అధికారులు మొద్దు నిద్ర వదిలి విద్యుత్ పోల్ మార్చాలని ప్రజలు కోరుతున్నారు.



# దత్తత గ్రామ రూపు రేఖలు మార్చేస్తాం






**● పెద్దగుట్ట వసూల్ రాజాలపై ఎమ్మెల్యే మెగారెడ్డి సీరియస్**

**● గ్రామ అభివృద్ధికి అందరు సహకరించాలి**

**తెలుగు-వెలుగు పెబ్బేర్:** గుట్ట మాది,కంపెనీలు మావే గత ఐదు సంవత్సరాల కాలంలో ఆ గ్రామంలో వారిదే హవా..కొందరి పేరు చెప్పి మరి పెద్దగుట్ట పైసలు దోచుకున్నారనే గ్రామ ప్రజల ఆరోపణలు,(వై) శాఖపూర్ గ్రామ పంచాయతీకి చెందిన ఓ నాయకుడి పెద్దగుట్ట గతంలో చేసిన అక్రమ వసూళ్లు అన్ని ఇన్ని కాదు డబ్బులు వసూలు కావాలన్నా ఇతగాడి కను సన్నల్లోని జరిగిపోయేదంట లేదంటే వారందరు కలిసి బెదిరిస్తారని ఆరోపణలు ఉన్నాయి గ్రామపంచాయతీ పేరుతో పెద్దగుట్ట నుండి లక్షల్లో వసూల్ కు పాల్పడినట్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తున్నారు..ఎన్నికల ముందు ఆ గ్రామాన్నికి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వనపర్తి నియోజకవర్గం పెబ్బేరు మండల పరిధి (వై)శాఖపూర్ గ్రామాన్ని ఎమ్మెల్యే మెగారెడ్డి ప్రత్యేకంగా దత్తత తీసుకొని గ్రామ రూపురేఖలు పూర్తిగా మార్చేస్తానని ఆరోజు ప్రకటించారు.ఆ కోరిక ఈ రోజు నిర్వహిస్తున్నానని వారు (వై)శాఖపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాడు,ఈ సందర్భంగా 33లక్షలతో ఎనర్జీఎస్ నిధులతో సీసీ రోడ్డు,డ్రైనేజ్,పనులు,22 లక్షలు స్కూల్ కాంపౌండ్,13 లక్షలతో



సర్వ శిక్ష అభియాన్, 5లక్షలతో గ్రంథాలయం,5 లక్షలతో మహిళా సంఘం భవనం,7లక్షలతో త్రాగినీటి పైప్ లైన్,5లక్షలతో అంగన్వాడి భవనం,13 లక్షలతో డ్రైనేజ్,వివిధ అభివృద్ధి పనులకు దాదాపుగా ఒక కోటి నలభై ఐదు లక్షలు నిధులను మంజూరు చేసినట్లు వారు అన్నారు,ఇప్పటికైనా పెద్ద గుట్ట నుండి పెద్ద ఎత్తున డబ్బులు వసూల్ చేస్తున్న వసూల్ రాజాలు డబ్బులు వసూలు చేయడం మానుకోవాలని,గుట్ట పేరు చెప్పి అక్రమాలకు పాల్పడుతున్న వసూల్ మానుకోవాలని ఆయన అన్నారు,గ్రామ ప్రజలను మోసం చేసి వసూల్ కు పాల్పడవద్దని,గ్రామ అభివృద్ధికి అందరు సహకరించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ చైర్మన్ ప్రమోదిని,వైస్ చైర్మెన్ ఎద్దుల విజయవర్ధన్,వర్కింగ్ కమిటీ చైర్మన్ వెంకటేష్ సాగర్,జిల్లా మాజీ యూత్ ప్రెసిడెంట్ గంధం రంజిత్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు,పుట్ట తిరుపతయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కావలి









గోవింద్,మాజీ సర్పంచ్ మేకల రవి కుమార్ యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులుమేకల శ్రీనివాస్ యాదవ్,డాక్టర్ రంజాన్,జక్కుల శ్రీనివాసులు,తలకంటి శ్రీనివాస్ రెడ్డి,ఉప్పరి కృష్ణయ్య,గొల్ల రామకృష్ణ, నాగరాజు,సత్యం సాగర్ కాంగ్రెస్ యువ నాయకులు,కార్యకర్తలు రైతు సంఘ నాయకులు,రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 286వ జయంతి వేడుకలు

**● ముఖ్య అతిధిగా పాల్గొన్నా ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**● శ్రీ సంగ్రామ్ మహారాజ్, దేవిదాష్ మహారాజ్**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 14:** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మా ఫంక్షన్ హాల్ లో ఈరోజు బంజారా ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 286వ జయంతి సందర్భంగా మా ఫంక్షన్ హాల్లో శ్రీ సంగ్రామ్ మహారాజ్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి, మరియు బంజారా సేవాలాల్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహాన్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు, అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ముందుగా అందరికీ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు, మరియు నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున సేవాలాల్ మహారాజ్ గారి జయంతి ఉత్సవాలు నిర్వహించినందుకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు మన నారాయణఖేడ్ లో బంజారా భవన్ ను త్వరలోనే రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు రాబోయే రోజుల్లో బంజారాలు తమ బంజారా భవన్ లో తమ పండుగను చేసుకోవడం జరుగుతదని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.అనంతరం బంజారా సేవాలాల్ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ చౌహాన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారికి బంజారాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మా ఫంక్షన్ హాల్ నుండి రాజీవ్ చౌక్ వరకు అక్కడినుండి బసవేశ్వర చౌక్ మీదుగా అక్కడ నుండి సేవాలాల్ చౌక్ వరకు తిరిగి మా ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీతో బయలుదేరుతూ బంజారా ఆడపడుచులు బంజారా వేషధారణతో బోనం ఎత్తుకొని బంజారా అమ్మాయిలు,యువకులు బంజారా వేషధారణతో బంజారా పాటలపై నృత్యం చేయడం జరిగింది బంజారా నృత్యం అందరినీ ఆలరించాయి. మా ఫంక్షన్ హాల్ లో భోగ్ బండార్ మరియు అన్నదానం కార్యక్రమము నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితో పాటు శ్రీ సంగ్రామ్ మహారాజ్









కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి మరియు, దేవిదాస్ మహారాజు. వివిధ తాండలకు చెందిన నాయక్ మరియు కారోబారి, భవాని మాత మందిరం పూజారులు, ఉద్యోగ సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వీరసైనికులకు అశ్రునివాళి

**- పుల్వామా దాడులను ఖండిస్తూ పెబ్బేర్ హిందూ జాగ్రత్త ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన**



**తెలుగు-వెలుగు పెబ్బేర్:** పుల్వామా ఉగ్రవాదుల దాడికి పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో హిందూ జాగృతి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో పట్టణవాసులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిని పిరికిపంద చర్యగా హిందూ జాగృతి అభివర్ణించారు.

## ఎమ్మెల్సీ పేరాబత్తుల విజయానికి ఎమ్మెల్యే తీవ్ర కృషి





**తెలుగు - వెలుగు,తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పురస్కరించుకుని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కూటమి బలపరిచిన పేరాబత్తుల రాజశేఖరం విజయానికి విశేష కృషి చేస్తున్నారు.తన కుమారుడు మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి వివాహం ఈ నెల 8 న హైదరాబాద్ లో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా నెల 23 న అనపర్తిలో భారీ ఎత్తున విందుకు ఏర్పాటు చేయడం జరిగింది.అయినప్పటికీ ఒక పక్క ఆ ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ మరో పక్కన నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అలుపెరగని కృషి చేస్తున్నారు.ఇప్పటికే పలు గ్రామాల్లో పట్టభద్రుల ఓటర్లను కలుసుకొని ఓట్లను అభ్యర్థిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.శుక్రవారం కూడా రంగాపురం ఎంపిపి హైస్కూల్లో పట్టభద్రుల ఓటర్లతో సమావేశం, అనపర్తి శివారు కొత్తూరులో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి పేరాబత్తుల రాజశేఖరం కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను),మాజీ జెడ్పీటీసి కర్రి శేషారత్నం,ఎన్ డి ఏ నేతలు ఓగిరెడ్డి రాధ, సత్తి వెంకటరెడ్డి(కొత్తూరు),ఓగిరెడ్డి సత్తిబాబు,ఒంటిమి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రైజింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో(అనపర్తి):** అనపర్తి రైజింగ్ హాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పొలమూరు కి చెందిన సత్తి వీర్రాఘవరెడ్డి జయంతి సందర్భంగా మిత్రులు సబ్బెళ్ళ మణికంఠ రెడ్డి,చందు సహకారంతో పలువురికి వివిధ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.శుక్రవారం కొంకుదురుకి చెందిన ఒంటరి మహిళ సబ్బెళ్ళ మంగయ్యమ్మ, అనపర్తి కి చెందిన నిరుపేద వృద్ధురాలు చక్క వీరమణి, అంధత్వ బాలిక పెన్నడ దుర్గాదేవి,మానసిక వికలాంగులు కర్రి జ్యోతికి 100 కేజీల బియ్యం, వివిధ నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి, సబ్బెళ్ళ మణికంఠ రెడ్డి, కొవ్వూరి ఆదిరెడ్డి, భవిత సెంటర్ మాస్టర్ అనసూరి సత్యనారాయణ, అభిరామ్ రెడ్డి, సుధీర్ రెడ్డి, చరణ్, ఆనంద్‌లు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్ జిల్లాకు “నీతీ ఆయోగ్” అత్యుత్తమ పురష్కారం

**● జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప,ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** ఆకాంక్షిత జిల్లాలలో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు వైఎస్ఆర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం “నీతీ ఆయోగ్” ద్వారా అత్యుత్తమ పురస్కారంతో రూ. 3 కోట్లను కేటాయించిందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం తెలిపారు ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా.. ఆర్థిక పరిపుష్టి, నైపుణ్య అభివృద్ధి అనే అంశాల్లో ఫిబ్రవరి 2024 వరకు ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గాను శుక్రవారం జిల్లాకు రూ. 3 కోట్ల నగదు పురస్కారాన్ని నీతీ ఆయోగ్ ప్రకటించింది. దేశవ్యాప్తంగా 112 ఆకాంక్షిత జిల్లాల్లోని 36 జిల్లాలకు ఈ అత్యుత్తమ పురస్కారాన్ని నీతీ ఆయోగ్ ప్రకటించగా అందులో వైఎస్ఆర్ జిల్లా కూడా ఒకటిగా పురస్కారాన్ని అందుకోవడం గర్వించదగ్గ విషయంజిల్లాలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం, బ్యాంకింగ్ యాక్సెస్‌ను విస్తరించడం, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడంతో పాటు విస్తృతంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల



అమలు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం వల్ల ఈ పురస్కారం జిల్లాను వరించింది. కాగా ప్రజలను ఆర్థికంగా చైతన్యవంతం చేయడం, సామాజికంగా శక్తివంతం చేయడంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ, జిల్లా పరిపాలన యంత్రాంగం నిబద్ధత ఈ ప్రతిభా పురస్కారానికి ప్రధాన తార్కాణంగా చెప్పవచ్చు. అంతేకాకుండా జిల్లాలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా వినూత్న వ్యూహాలతో చురుకైన పాలన సాగించడం వంటి ఫలితాల కారణంగానే ఈ విజయం సాధ్యమైంది.జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి నాయకత్వంలో జిల్లా ఆర్థిక రాబడులను పెంచే లక్ష్యాలను నిర్దేశించుకుని, అన్ని రంగాల్లో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి మెరుగైన ఉపాధి అవకాశాలను సృష్టించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. కేంద్ర ప్రభుత్వం నీతీ ఆయోగ్ ద్వారా ప్రకటించిన రూ. 3 కోట్ల కేటాయింపును జిల్లాలోని యువతకు ఉపాధి కల్పన, యువ పారిశ్రామిక వేత్తల (స్టార్టప్) లను, వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, స్థిరమైన జీవనోపాధి అవకాశాలను సృష్టించడానికి సద్వినియోగం చేయడం జరుగుతుంది. జిల్లా ఆర్థిక ప్రగతిలో నీతీఆయోగ్ అవార్డు ఒక మైలురాయిగా, ప్రేరణగా గుర్తింపు నిచ్చింది. రానున్న రోజుల్లో జిల్లాలో సామాజిక, ఆర్థిక పురోభివృద్ధిని సాధించడానికి జిల్లా యంత్రాంగం అంకితభావంతో పనిచేసేందుకు జిల్లాను సమ్మిళిత, స్థిరమైన అభివృద్ధి వైపు పురోగమనంలో ముందుకెళ్లడానికి తోడ్పడనుంది.



## నా సొంత చెల్లిగా భావిస్తున్నా...

**● యాసిడ్ బాధితురాలి తండ్రికి మంత్రి లోకేశ్ ఫోన్**

**అన్నమయ్య జిల్లా ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** గుర్రంకొండ మండలం ప్యారంపల్లెకు చెందిన యాసిడ్ బాధితురాలు తండ్రి జనార్ధన్ కు మంత్రి నారా లోకేశ్ ఫోన్ చేశారు. బాధితురాలి ఆరోగ్యంపై వాకబు చేశారు. ఆయనకు పూర్తి భరోసా ఇచ్చారు. “చెల్లి కోలుకోవడానికి అత్యంత మెరుగైన వైద్యం అందిస్తాం. ఆమెను నా సొంత చెల్లిగా భావించి అండగా నిలుస్తా. యాసిడ్ దాడి ఘటన నన్ను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. దాడిచేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షిస్తాం, అలాంటి సైకోలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం. అధైర్య పడొద్దు, మీ వెంట నేనున్నాను” అంటూ మంత్రి లోకేశ్ పేర్కొన్నారుఅక్కడే ఉన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ తో కూడా మాట్లాడిన లోకేశ్ బాధితురాలు కోలుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆమె వైద్యానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిందిగా సూచించారు.

# దేశం గర్వించదగ్గ నేత దామోదరం సంజీవయ్య

**● జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**● ఘనంగా దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి మహోత్సవం**

**కడప ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** దళిత కుటుంబంలో జన్మించి.. ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన దామోదరం సంజీవయ్య యావత్ భారత దేశానికే ఆదర్శం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104 జయంతి వేడుకలు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జేసీ అదితి సింగ్, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లేశ్, ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ అనిత, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతీ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన నిష్కళంక, నిస్వార్థ, నిరడంబరా నేత దామోదరం సంజీవయ్య అని ప్రశంశించారు. దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఒక దళిత కుటుంబంలో జన్మించి అత్యున్నత పదవులను అధిరోహించడం భారత దేశం మొత్తం గర్వించదగ్గ విషయం అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి మన రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు జిల్లా కేంద్రానికి సమీపంలోని పెద్దపాడు గ్రామంలో 1921 జనవరి 14న జన్మించారన్నారు. అతి చిన్న వయసులో (38 ఏళ్లలో) దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా 1960 జనవరి 11న భాధ్యతలు స్వీకరించారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భారత ప్రజాస్వామ్య చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. లక్ష్య సాధనతోనే.. ఉన్నత స్థానాన్ని అధిరోహించగలరని, కులం, మతం, వర్గం ఇవేవీ ప్రతిభకు ప్రమాణికాలు కావని తెలిపారు. దేశంలోనే వృద్ధులకు పెన్షన్ పథకాన్ని అమలు చేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా కూడా ఆయన ప్రసిద్ధికెక్కారన్నారు. రాష్ట్ర మంత్రిగా ఆయన సుపరిపాలనానుభవాన్ని గుర్తించిన ప్రభుత్వం వివిధ శాఖలకు ఆయనకు మంత్రిగా బాధ్యతలను రెట్టింపు చేసిందన్నారు. ఇలా అంచెలంచెలుగా ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన నాయకుడుగా దామోదరం సంజీవయ్య దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ మల్లేశ్ మాట్లాడుతూ అట్టడుగు వర్గ ప్రజలపై వివక్షత అధికంగా ఉన్న ఆ రోజుల్లో అస్పృశ్యత



వేళ్లూనుకుని ఉన్న ఆ రోజుల్లో ఉన్నత పదవిని అధిరోహించి పరిపాలన చేసే అవకాశం దామోదరం కు దక్కిందంటే ఆయనలో సుగుణాలు, సౌమ్య శీలత, నిరాడంబర తత్వం, విద్యా, వివేకం, ఉన్నత ఆశయం, లక్ష్య సాధన, నాయకత్వ లక్షణాలే.. కారణం అన్నారు. ఆయన ఆయన జీవితం దళిత సామాజిక వర్గానికే కాకుండా.. యావత్ భారతవనికే ఆదర్శం అన్నారు కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ ఉద్యోగులు, కలెక్టరేట్ సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది, దళిత నాయకులు, పలువురు విద్యార్థులు తదితరులు హాజరైయ్యారు.

## ఉచిత వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలి



**కర్నూలు ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):**సామాన్య ప్రజలు ఉచిత వైద్య సేవలను వినియోగించుకొని ఆరోగ్యాలను పరీక్షించుకోవాలని శాశ్వత లోక్ ఆదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కర్నూలు వారు మరియు లయన్స్ క్లబ్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి శాశ్వత లోక్ ఆదాలత్ చైర్మన్ ముఖ్య అధితిగా హాజరయ్యారు. జడ్జి మాట్లాడుతూ ఈ శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్యముతో పాటు జిల్లా లేబర్ కమీషనర్ వెంకటేశ్వర్లు సహకారముతో మార్కెటయార్డ్ కార్మికులకు ఈ -శ్రామ్ కార్డ్స్ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరు కార్మికులు ఉపయోగించు కోవాలని కోరారు. మార్కెట్ యార్డ్ సెక్రటరీ విజయలక్ష్మి , సీనియర్ అడ్వకేట్ నిర్మల, అసిస్టెంట్ లేబర్ కమీషనర్ సాంబ శివ రావు,కిమ్స్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ డాక్టర్ రవీంద్ర, కార్డియాలజిస్ట్ అరుణ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## చౌక బియ్యంలో సన్న బియ్యం సరఫరా చేయాలి

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** చౌకబియ్యంలో సన్న బియ్యం సరఫరా చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.ఎం.డి. నజీర్ తెలిపారు. శుక్రవారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం అందిస్తున్న చౌకబియ్యంలో దాదాపు 60 శాతం మంది ప్రజలు డీలర్లకు గానీ, మరో వ్యాపారులకు గానీ విక్రయిస్తున్నారని, దీని వలన చౌకబియ్యాన్ని వ్యాపారులు పాలిష్ చేసి తిరిగి విక్రయిస్తున్నారని వివరించారు. కేవలం అవి దొడ్డు బియ్యం కావడం వలనే ఈ రకంగా చేస్తున్నారని కావున ప్రభుత్వాలు గమనించి దొడ్డు బియ్యం స్థానంలో 3 కేజీల చౌకబియ్యాన్ని తెలంగాణ రాష్ట్ర తరహాలో అందించి చౌకబియ్యం ప్రక్క దారి పట్టకుండా చూడాలని కోరారు. ఈ విధంగా ప్రభుత్వం మార్చి అందించే వరకు ప్రజలు వ్యాపారులకు ఆ బియ్యం విక్రయించకుండా ఎవరైనా పేదలకు గానీ వృద్ధాశ్రమాలకు గాని అందించాలని తెలిపారు.



## పుల్వామా అమరవీరులకు రక్తదానంతో ఆర్ జి యూ కె టి, ఆర్ కె వ్యాలి విద్యార్థుల నివాళులు



**వేంపల్లి ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** మండలం ఆర్ జి యూ కె టి, ఆర్ కె వ్యాలి క్యాంపస్ లో పుల్వామా వీర సైనికుల శౌర్యానికి, త్యాగానికి గుర్తు గా ఐఐఐటి డైరెక్టర్ కుమార స్వామిగుప్తా,రిజిస్ట్రార్ అమరేంద్ర ,పరిపాలనా అధికారి రవికుమార్ ల సమక్షంలో ఆర్ కె వ్యాలి ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ దీప్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు అపర్ణ,అనీల్ కుమార్ రెడ్డి, తిరుపతి రెడ్డి, విశ్వనాధ్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని పరిపాలనా అధికారి రవికుమార్, ఎన్ఎస్ఎస్ కో. ఆర్డినేటర్ డాక్టర్ దీప్తి,డాక్టర్ ప్రభాకర్ రెడ్డి,రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛంద రక్తదానం చేయడం ద్వారా రక్తదాత ఆరోగ్యం తో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణ దాత అయ్యే పుణ్య కార్యక్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం పుల్వామా వీర సైనికులకు ఆర్ కె వ్యాలి హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజషన్ విద్యార్థులు ఉత్సాహం గా 120 మంది రక్తదానం చేశారు. ఆర్ కె వ్యాలి విద్యార్థులు, కళాశాల సిబ్బంది స్వచ్ఛంద రక్తదానంతో ఘనంగా నివాళులర్పించారు. రక్తదానం చేసిన రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ లోకేష్ ఆసుపత్రి మరియు పులివెందుల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రక్తనిధి సిబ్బంది, బీసీటీసీ వాహన సిబ్బంది,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ చికెన్ షాపులపై టాస్క్ ఫోర్స్ అధికారుల దాడి




**హైదరాబాద్ ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** తెలుగు రాష్ట్రాలను బర్డ్ ఫ్లూ వణికిస్తున్న నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని రసూల్ పురా అన్నా నగర్‌లోని పలు చికెన్ సెంటర్లపై శుక్రవారం ఆరోగ్య, టాస్క్‌ఫోర్స్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు తనిఖీల్లో పలు చికెన్ షాపుల్లో కుళ్లిన చికెన్ భారీగా పట్టుబడింది 5 క్వింటాలకు పైగా కుళ్లిన చికెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న కుళ్లిన చికెన్‌ను డెయిరీ ఫాం రోడ్డులోని ట్రెంచింగ్ మైదానం వద్ద గొయ్యి తీసి పాతిపెట్టినట్లు హెల్త్ విభాగం సూపరింటెండెంట్ దేవేందర్ తెలిపారు అన్నానగర్‌లోని ఓ చికెన్ దుకాణంపై ఫిర్యాదు అందగా ఆహార భద్రత టాస్క్‌ఫోర్స్ అధికారులతో కలిసి కంటోన్మెంట్ అధికా రులు వెంటనే దాడులు జరిపారు ఎస్ఎస్ఎస్ చికెన్ సెంటర్, రవి చికెన్ సెంటర్ లాంటి దుకాణాలపై దాడులు చేసి.. 5 క్వింటాలకు పైగా కుళ్లిన చికెన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని పలు వైన్ షాపులు, బార్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు తక్కు వ ధరలకు అమ్ముతున్నట్లు గుర్తించారు మూడు నెలల పాటు కెమికల్స్ కలిపి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉంచుతు న్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికా రులు చెప్పారు. చికెన్ పాడవకుండా ప్రమాదకర మైన ఫార్మలిన్ కలుపుతు న్నట్లు నిర్ధారించారు బర్డ్ ఫ్లూ వైరస్ కంటే ప్రమాదకరమైన కెమికల్స్ కలుస్తున్నాయంటూ అధికారుల గుర్తించారు. గతంలో ఇదే షాపుల్లో భారీగా కుళ్లిన చికెన్‌ను పట్టుకున్నారు. చికెన్ షాపుల లైసెన్సు రద్దు చేసి.. వ్యాపారులపై కేసు నమోదు చేశారు.

## దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య

**● నివాళులర్పించిన డిఎల్డిఓ, ఎంపీడీవో**



**బొమ్మనహల్ ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత రెండవ ముఖ్యమంత్రి,దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా, చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించిన. డిఎల్డిఓ, ఎం.నాగేశ్వరరావు. ఎంపీడీవో, విజయభాస్కర్ ఈసందర్భంగా డి ఎల్డిఓ,ఎంపీడీవో మాట్లాడుతూ, సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14 న కర్నూలు జిల్లా, కల్లూరు మండలం,పెద్దపాడు గ్రామంలో,సాధారణమైన ఒక దళిత కుటుంబంలో జన్మించి కర్నూలు,అనంతపురంలో కూడా విద్యాభ్యాసాన్ని అభ్యసించడం, మరియు ఒక చిన్న గుమస్తా ఉద్యోగం నుండి ప్రారంభమైన జీవితం మంచి విద్యావంతుడుగా గొప్ప వ్యక్తిగా అంచలంచెలుగా ఎదుగుతూ రాజకీయం వైపు మనసు మళ్లించి ఆంధ్రప్రదేశ్ రెండవ,తొలి దళిత ముఖ్యమంత్రి అయ్యారన్నారు ఇలాంటి గొప్ప మహనీయుల సేవలను మనమందరం స్మరించుకోవాలి,అని ఈ సందర్భంగా,డిఎల్డిఓ,ఎం. నాగేశ్వరరావు,ఎంపీడీవో.విజయ భాస్కర్,ఈఓఆర్డి దాస్, తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది,పాల్గొన్నారు,

## అన్నదానం మహా పుణ్యకారం

**కడప ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** కడప నగరంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న పీవీఆర్ గ్రాండ్ ఇన్ వద్ద పోతుల చిన్న ఓబుల్ రెడ్డి కంచమ్మ ఆశీస్సులతో పోతులవెంకట్రామిరెడ్డి సందర్భంగా పేదలకుఅన్నదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఆకృతి వస్త్రాలయం, రెడీమేడ్ షోరూం అధినేత మాట్లాడుతూ పోతులవెంకట్రాంరెడ్డి ఇలాగే ఎన్నో సేవలు చేసి అందరి మన్నలను పొందాలన్నారు ఈ కార్యక్రమంలో పివిఆర్ గ్రాండ్ ఇన్ సిబ్బందితోపాటు మిత్రులుశ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు పిలుపు



**కూకట్పల్లి ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** ఎస్ ఎస్ ఆర్ క్యాంప్ ఆఫీసులో తెలంగాణ గిరిజన సంఘం కూకట్పల్లి జోనల్ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలకు కేపీహెబ్ రమ్య గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నారు.విచ్చేయాలి వలసిందిగా కోరుతూ కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆహ్వానించడం జరిగింది. కమిటీ సభ్యులతో మాట్లాడుతూ మీరందరూ కూకట్పల్లి కెపిహెచ్బి బాలాజీ నగర్ లో నివాసితులుగా ఉంటున్న సీఎం జిల్లా వాసులుగా అందరికీ మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని శేరి సతీష్ రెడ్డి వారికి మాట ఇచ్చారు.. గతంలో కాంగ్రెస్ గవర్న మెంట్ రావడానికి ఎస్టీ సామాజిక వర్గం ఎంతో దోహదం చేసి ందని కొనియాడారు. అందరికీ రుణపడి ఉంటామని అన్నారు.

## ఆదర్శ మండల "మహిళా సమైక్యత"కు పాటుపడదాం

### - పులివెందుల నియోజకవర్గం మాస్టర్ ట్రైనర్లు,వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు






**వేముల ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** ఆదర్శ మండల మహిళా సమాఖ్య మరియు గ్రామసమాఖ్య లక్ష్యాలు సాధించుటకు పాటుపడదామని పులివెందుల నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్లు, వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం వేముల మండల కేంద్రంలోని స్థానిక శ్రీ శక్తి భవన్ నందు మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులకు పులివెందుల నియోజకవర్గంలోని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లకు మరియు కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు సమాఖ్య లక్ష్యాలు సాధించుటకు వార్షిక ప్రణాళిక రూపకల్పన కార్యక్రమాలపై వారు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా మాస్టర్ ట్రైనర్లు వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు వెంకటేశ్వరరావు,బాలస్వామి లు మాట్లాడుతూ...సభ్యుల కళ,సంఘం కళ,సమాఖ్య కళలను సాధించుటకు డ్వాక్రా సంఘాలలోనూ గ్రామ సమాఖ్యలోనూ మండల మహిళా సమాఖ్యలో ఎనిమిది మార్పు అంశాలు ఉన్నాయని,అందులో విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, జీవనోపాదులు,సామాజిక భద్రత, సామర్థ్యాల పెంపు, ఆస్తుల సృష్టి,ప్రవర్తనలో మార్పు మొదలగు అంశాల పైన శిక్షణను నిర్వహించారు.అనంతరం ఏ.పి.ఎం ఆంజనేయులు మరియు గురురాజు లు మాట్లాడుతూ...డ్వాక్రా సంఘాలు,గ్రామ సంఘాలు మండల మహిళా సమాఖ్య కళలను సాధించుటకు సంస్థలు మరియు సిబ్బంది నిర్థిష్టమైన ప్రణాళిక మరియు నిధులను పారదర్శకంగా ప్రణాళిక యుతంగా అనుసంధానం చేయాలని,కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ లు, గ్రామ సమాఖ్య అసిస్టెంట్ లు ఏ కార్యక్రమాన్ని,ఏ టైంలో పూర్తి చేయాలి అనే ప్రణాళికలను రూపొందించి గ్రామసంఘ కార్యవర్గ సభ్యులకు శిక్షణలు ఇచ్చి అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గంలోని అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు మంజునాథ,వెంకటనారాయణ,కొండాపురం మండలం ఏపిఎం ఓబులేసు,కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు,మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు శ్రీలక్ష్మి,కోశాధికారి కుమారి,అకౌంటెంట్ చిన్న రెడ్డి,మండల సమాక్య కార్యవర్గం సభ్యులు,డ్వాక్రా మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారానికి జవాబుదారిగా పనిచేయాలి: జిల్లా కలెక్టర్ శ్రీ ధర్ చెరుకూరి

**కడప రూరల్ ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీల పరిష్కారానికి పూర్తి బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని సభా భవన్ లో బద్వేల్,కడప రెవెన్యూ డివిజన్ల పరిధిలోని రెవెన్యూ అధికారులకు రెవెన్యూ అంశాలు వివిధ చట్టాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం(వర్క్ షాప్) జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డి.ఆర్.ఓ విశ్వేశ్వర నాయుడు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారిక వేదికలో 80% పైగా రెవెన్యూ సమస్యల పైనే వస్తున్నాయని అన్నారు. ఇందుకు సంబంధించి కడప బద్వేలు ఆర్డిఓ రెవిన్యూ డివిజన్లో పరిధిలోని సర్వేయర్లు, వీఆర్వోలు డిప్యూటీ తహసిల్దారులు, తహసిల్దార్లకు రెవెన్యూ అంశాలకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఆయా మండలాల పరిధిలో తహసీల్దారులు కూడా కార్యాలయ సిబ్బందితో రెవెన్యూ సమస్యలపై వర్క్ షాప్ నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మండలాల్లో ఆయా గ్రామాలకు సంబంధించి వచ్చిన అర్జీలు అన్నింటినీ పరిశీలించి ఏ అంశాలకు సంబంధించిన అర్జీలు వచ్చాయో క్రోడీకరించుకోవాలని






సూచించారు. అలాగే పిజిఆర్ఎస్, రెవెన్యూ సదస్సులు, రీసర్వే లో వచ్చిన అర్జీలను పరిశీలించి డూప్లికేట్ అర్జీలు లేకుండా చూసుకోవాలన్నారు. అర్జీలను నిశితంగా పరిశీలించి సమస్యను అర్థం చేసుకొని అనాలసిస్ చేసి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. గ్రామస్థాయిలో గుర్తించిన అర్జీలను పరిష్కరించడానికి నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు వారం లో నాలుగు రోజులు విజిట్ చేసి పూర్తి అవగాహనతో పరిష్కరించాలన్నారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ ఎంక్వయిరీలు నిర్వహించేటప్పుడు సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో కలసి పనిచేయాలన్నారు.జిల్లా కలెక్టరేట్ నుంచి ప్రతి ఒక్క మండల స్థాయి అధికారులపై మోనిటరింగ్ ఉంటుందని పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వ భూముల ఆక్రమించుకునే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు రెవెన్యూ అధికారులు అసైన్డ్ భూములు, ఆర్ ఓ ఆర్, పట్టాదారు పాస్ పుస్తకాలు,చట్టాలు తదితర అంశాలపై పూర్తి అవగాహన కలిగి పని చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నుంచి రెవెన్యూ సదస్సులు, పిజిఆర్ఎస్, రీ సర్వే, గ్రామసభలు ఫ్రీ హోల్డ్ భూములపై మోనిటరింగ్ చేస్తున్నారని అందుకు అనుగుణంగా జిల్లాలోని రెవె న్యూ సిబ్బంది నిబద్ధతతో పని చేయాలన్నారు. ఆయా మండలాలు గ్రామాల స్థాయిలోనే అర్జీలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.అంతకుముందు కమలాపురం తహసిల్దార్ శివరామిరెడ్డి... రెవెన్యూ చట్టాలపై, పిపిటి ప్రజెంటేషన్ ద్వారా రెవెన్యూ అధికారులకు వివరించారు.ఈ సమావేశంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్,బద్వేల్ ఆర్డీవో చంద్ర మోహన్, కడప, బద్వేల్ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు,డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు,వీఆర్వో లు,తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

### ● జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

**కడప ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా, ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం.. ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం కోర్సులకు సంబంధించి మార్చి 1వ తేదీ నుండి మార్చి 20వ తేదీ వరకు పబ్లిక్ థియరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా తేదీల్లో ఉదయం 9 నుండి 12 వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 64 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు. అన్ని ప్రయివేటు కళాశాలలను సెన్సిటీవ్ కేంద్రాలుగా గుర్తించి.. ఆయా కేంద్రాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను అమర్చడం జరుగుతుందన్నారు. ఆయా కేంద్రాల వద్ద గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలనీ పోలీస్, రెవిన్యూ అధికారులకు సూచించారు. పరీక్ష ప్రారంభానికి అర్థ గంట ముందు నుండి పరీక్ష పూర్తయ్యే వరకు విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేయాలని, విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష సమయాల్లో విద్యార్థులకు రవాణా వ్యవస్థ అనుకూలంగా ఉండేలా ఉదయం 6 నుండి 8 గంటల మధ్యలో బస్సులను అన్ని రూట్లలో నడపాలని, పరీక్ష పూర్తి అయ్యాక కూడా బస్సు సౌకర్యం ఉండేలా చూడాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. ఆ సమయాల్లో ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలన్నారు. మాస్ కాపీయింగ్ కు పాల్పడే అవకాశాలు ఎక్కడా లేకుండా జాగ్రత్త వహించాలని, ఈ విషయంలో కళాశాలల యాజమాన్యం, సిబ్బంది అత్యంత జాగ్రత్త వహించాలన్నారు. ఏ చిన్నపాటి పొరపాట్లు జరిగినా.. సంబంధిత బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీటిని ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ అధికారులకు, అత్యవసర మందులతో పాటు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకుని ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఆర్.ఐ.ఓ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ.. ఈ పరీక్షల కోసం 3 ఫ్లైయింగ్, 5 పెయిర్ల సిట్టింగ్ స్క్వాడ్లను, 64 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 64 మంది డిపార్టుమెంటల్



అధికారులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా.. ముందస్తు చర్యల్లో భాగంగా పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ కేంద్రాలను పూర్తిగా మూసి వేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. పరీక్షల నిర్వహణకు రెవెన్యూ, పోలీస్ అధికారుల సహకారం ఎంతైనా అవసరం అని, అందుకోసం సంబందిత శాఖల అధికారులు సహకరించాలని ఆయన కోరారు.సమావేశంలో విద్యాశాఖ, పోలీస్, ఏపీఎస్ ఆర్.టి.సి, విద్యుత్, వైద్య శాఖల అధికారులు పరీక్షల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి కుమారుడు వివాహ వేడుకల్లో జగన్



**కడప రూరల్ ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** సాయిబాబా విద్యాసంస్థల చైర్మన్, ఎమ్మెల్సీ యం.వి.రామచంద్రారెడ్డి కుమారుడు సాయిసుధీర్ కుమార్రెడ్డి. లక్ష్మీ మౌనికరెడ్డిల రిసెప్షన్ వేడుకల్లో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి పాల్గొ న్నారు. విజయవాడ నుంచి కడప ఎయిర్ పోర్టుకు హెలి కాప్టర్లో చేరుకొని అక్కడి నుంచి నేరుగా వివాహా వేదికైన మేడా రఘునాథరెడ్డి కన్వేన్షన్ సెంటర్ కు జగన్ చేరుకున్నారు. అక్కడ కాబోయే వధూవరులు సాయి సుధీర్ కుమార్రెడ్డి, లక్ష్మీ మౌనికరెడ్డి లకు పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వదించారు. వీరి వైవాహిక జీవి తం నిండూ నూరేళ్లు ఆయురారో గ్యాలతో వర్ధిల్లాలని శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాటు మాజీ ఉపము ఖ్యమంత్రి అంజద్ బాషా, ఎంపీ అవినాష్ రెడ్డి నగర మేయర్ కె. సురేష్ బాబు, ఎమ్మెల్సీలు రామ సుబ్బారెడ్డి, గోవిందరెడ్డి, రాజం పేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర నాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, రఘురామిరెడ్డి. అపుస్మా నాయకులు, ప్రయివేట్ స్కూళ్ల కరస్పాండెంట్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పలు వురు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూ వరులను ఆశీర్వ దించారు.

## హనుమంతుల వారి తోడుగా పురవీధుల్లో విహరించిన శీ రంగనాథ స్వామి



**పులివెందుల ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం హనుమంతుల వారు తోడు రాగా పులివెందుల పురవీధులలో శ్రీ రంగనాథ స్వామి వారు తన దేవరులైన శ్రీదేవి భూదేవి అమ్మవారితో కలిసి ఊరేగారు. అంతకు ముందు స్థానిక పూలంగళ్ల సర్కిల్ నందు భక్తుల సందర్శనార్థం హనుమద్ వాహనంపై కొలువుతీరిన శ్రీదేవి భూదేవి సమితుడైన శ్రీ రంగనాథ స్వామిని నిలిపి ఉంచారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణ తదితరులు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలు కల్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణరాజ శర్మ పర్యవేక్షణలో శశిధర్ స్వామి ,రాజసింహ శర్మ నాగపనీంద్ర శర్మలు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులను అందుకున్నారు.

## ఎద్దుల కొండ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

### ● పెండింగ్ పనులను పూర్తి చేస్తాం



**వేంపల్లె ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** స్థానిక సృషభాచలే శ్వర స్వామి దేవస్థానంకు చెందిన ఎద్దుల కొండపైకి భక్తులు వెళ్లేందుకు తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎద్దులకొండపైకి తారు రోడ్డు వేసేందుకు ఈఎసి గ్రాంట్ కింద రూ. 1.9 కోట్లు మంజూరు అయ్యింది. ఈ నేపథ్యంలో శు క్రవారం తారు రోడ్డు పనులు చేసేందుకు టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశ రోజున తాను మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి ఎద్దుల కొండపై ఉన్న సృషభ చలేశ్వర స్వామి దర్శించుకోనందుకు రావడం జరిగిందని చెప్పారు. రోడ్డు మార్గం సరిగ్గా లేదని ఎద్దులు కొండపైకి రొడ్డును వేయాలని భక్తులు కోరడంతో అప్పుట్లో రోడ్డు పనులు చేసేందుకు మాజీ ఎమ్మెల్సీ బిటెక్ హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు. నిధులు మంజూరైన గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పులివెందుల నియోజకవర్గంలో రోడ్డు పనులు జరగకుండా అగి పోవడం జరిగిందని చెప్పారు. ప్రతి పని కూడ అర్థంతరంగా నిలిచిపోయి నట్లు చెప్పాడు. పనులు నిలిచి పోవడంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిలిచి పోయిన పనులు చేసేందుకు బిటెక్ ఎంతో శ్రద్దతో కృషి కృషి చేసినట్లు చెప్పాడు. ఎద్దుల కొండపై రోడ్డు వేసేందుకు సిఎం చంద్రబాబును నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు అలాగే ఎద్దుల కొండపై ప్రహరీ గోడ నిర్మాణానికి కూడ కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర రామమునిరెడ్డి. ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహ మ్మద్ షబ్బీర్, నేత సుష్కా సివి రమణ, ఎల్లుల శౌంద్రాయుడు. రమేష్, వేమా కుమార్, మహమ్మ ది. పీరా సాహెట్ డాక్టర్ కరీముల్లా, రజనీకాంత్ రెడ్డి. ఆలయ ఈవో విశ్వ నాథ్ రెడ్డి, ఆలయ సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం, 15 ఫిబ్రవరి 2025





## విధులను బహిష్కరించిన న్యాయవాదులు..

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు విధులు బహిష్కరించి ఆందోళన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో కరణ్ సింగ్ అనే ఒక నిందితుడు కోర్టు తీర్పు ఇచ్చిన జడ్జిపై చెప్పు విసరడంపై జిల్లా న్యాయవాదులు మండిపడ్డారు. న్యాయవాదులకు న్యాయమూర్తులకు రక్షణ చట్టం తేవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టు అసోసియేషన్ కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రేగులపల్లి స్టేజి వద్ద రెండు బైకులు ఢీ ... ఒకరి మృతి ఇద్దరికీ తీవ్ర గాయాలు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** ఈరోజు ఉదయం 7.30 గంటలకు మానకొండూరు కు చెందిన అభిషేక్(23), అతని బంధువు భాను ప్రసాద్ ఇరువురు కలిసి వారి యొక్క పల్సర్ పై రేగులపల్లి స్టేజి వద్ద కరీంనగర్ వైపు యు టర్న్ తీసుకుంటుండగా సిద్దిపేట నుండి కరీంనగర్ కు వెళ్తున్న ఒక రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ యూటర్న్ వద్ద వారిని ఢీ కొట్టింది. దాంతో బైక్ పైన ఉన్న వారికి గాయాలు అయ్యాయి వెంటనే వారిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పల్సర్ బైక్ పైన ఉన్న అభిషేక్ సిద్దిపేటలో చికిత్స పొందుతూ మరణించాడు. భాను ప్రసాద్, రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ నడుపుతున్న అభినయ్ కి తీవ్ర గాయాలు అయినాయి వారు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కి తరలించారు. అతివేగంగా బైక్ నడిపిన రాయల్ ఎన్ఫీల్డ్ డ్రైవర్ అభినయ్ పైన మృతుని తండ్రి అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బెజ్జంకి పోలీసులు

## పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**కురవి, ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** మండలం శుక్రవారం రోజున ఉన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై వారి తోటి విద్యార్థులకు పాఠాలు చక్కగా బోధించారు. హెచ్ ఎం పూజిత, డీ ఈ ఓ తిరుమల్, ఆర్ జేడిగా విజయ్ ప్రసాద్ చాలా చక్కగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. చక్కగా బోధించి మొదటి బహుమతి గెలిచిన విద్యార్థులు సబ్జెక్టుల వారీగా శ్యాం కుమార్, ఉషాశ్రీ , ఇందు ,పూజిత, సాత్విక ,అమూల్య ,చాందిని మరియు రెండవ బహుమతి గెలిచిన విద్యార్థులు వినయ్ ,సమీరా, వైష్ణవి, స్వాతి ,శ్రావణి, భవిత, అనూష ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వహీద్, జడ్జ్ లు గా నరసింహా చారి ,పద్మలత ,యాకమ్మ, ప్రోగ్రాం కన్వీనర్ లక్ష్మయ్య, కో కన్వీనర్ గా విజయలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి శ్యామ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ, ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** చిల్పూరు మండలం, రాజవరం గ్రామ మాజీ ఎంపిటిసి మారేపల్లి శ్యామ్ కుమార్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.., ఈ విషయం తెలుసుకుని, శుక్రవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరమర్శించారు. అత్యంత సన్నిహితుడైన శ్యామ్ కుమార్ ను కోల్పోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. శ్యామ్ కుమార్ లేని లోటు పుడ్చలేనిదని, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## సమతుల్య ఆహారం, వ్యాయామము, యోగ, ధ్యానముతో మానసిక ప్రశాంతత

• జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణా



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన ఆశా కార్యకర్తలకి ఒకరోజు పునచ్చరణ శిక్షణ కార్యక్రమం రెండవ బ్యాచ్ కి నిర్వహించడం జరిగినది.ఇందులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఎన్ సి డి వ్యాధులు ప్రబలుతున్నాయని ఇవి రాకుండా ఉండడం కొరకు ప్రజలందరూ సమతుల్య ఆహారము తీసుకుంటూ సరియైన వ్యాయామం మరియు యోగా ధ్యానం వంటివి చేస్తు మానసిక ప్రశాంతతతో ఆరోగ్యంగా ఉండేలా ప్రజలకి అవగాహన కల్పించాలని తద్వారా డయాబెటిస్, హైపర్టెన్షన్ మరియు గుండెపోటు,క్యాన్సర్ వంటి వంటివి రాకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని, ప్రతిరోజు మనము తీసుకునే ఆహారములో ఎక్కువ భాగము కార్బోహైడ్రేట్స్ ప్రోటీన్స్ కాకుండా తగిన సమతుల్య ఆహారంలో ఇతర తృణధాన్యాలు కూడా ఆహారంలో చేర్చుకొని తగిన శ్రమ చేస్తూ ఆరోగ్యంగా మీరు మరియు మీకుటుంబం ఉంటూ సమాజంలో ప్రజలందరికీ అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలను కోరడం జరిగింది. ఆల్ వై వైట్స్ అనగా ఉప్పు ,చక్కెర, మైదా మరియు నూనెతో చేసిన పదార్థములు చాలా తక్కువగా తీసుకోవాలని తీసుకున్న ఆహారానికి తగిన విధంగా శ్రమ చేసి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకుంటూ తద్వారా బీపీ షుగర్ మరియు స్ట్రోక్స్ వంటి జబ్బులు రాకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పిఓడిటిటి డాక్టర్ ఉమా శ్రీరెడ్డి డిపిహెచ్ఎన్ఓ విమల, హెచ్ ఈ ఈ ఓ రాజగోపాల్, రవీందర్ రెడ్డి, సూపర్వైజర్ స్టాఫ్ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా న్యాయమూర్తిపై దాడికి న్యాయవాదుల నిరసన



**హనుమకొండ, ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** రంగారెడ్డి జిల్లా కోర్టులో మహిళా న్యాయమూర్తి పై దాడిని నిరసిస్తూ.. శుక్రవారం వరంగల్, హననుమకొండ బార్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో కోర్టు విధులు బహిష్కరించి కోర్టు గేటు ముందు ధర్నా చేసి తమ నిరసన తెలిపారు. రోజు రోజుకు న్యాయవాదులపై న్యాయ మూర్తులపై దాడులు పెట్రేగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు ఆవరణలో సరియైన భద్రత లోపం కారణంగా జీవిత ఖైదీ శిక్ష పడిన కక్షిదారుడు మహిళా న్యాయమూర్తి పై చెప్పు విసిరి దాడి పాల్పడడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. తక్షణమే న్యాయ వాదుల చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు ఇటువంటి దాడుల వలన సమాజంలో న్యాయ వ్యవస్థ పై ప్రజలలో నమ్మకం లేకుండా పోతుంది అన్నారు. ప్రజలకు న్యాయం చేకూర్చడానికి న్యాయ వ్యవస్థ ఉంది అన్నారు అటువంటి న్యాయవ్యవస్థ పై దాడి జరగడం హేయమైన చర్య అన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్స్ దుస్సా జనార్ధన్, బైరపాక జయకర్, వరంగల్ హనుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తీగల జీవన్ గౌడ్, మాతంగి రమేష్ బాబు, ముదస్సిర్ కాయుమి, లాడే రమేష్ సీనియర్ న్యాయవాదులు అంబరీష్ రావు, ముద్దసాని సహోదరు రెడ్డి, రాజేంద్రప్రసాద్, పులి సత్యనారాయణ వలస సుధీర్ బి వెంకట రత్నం శ్రీనివాస్ గౌడ్ ఆనంద్ మోహన్ మొలుగూరి రంజిత్ పాల్గొన్నారు. అదే విధంగా న్యాయమూర్తి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐఏఎల్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి భీమనాథ శ్రీనివాస్, నాయకులు కొత్తపల్లి చిరంజీవి, బిల్లా ప్రభాకర్, మెరుగు సుభాష్, మాడ సుజన్, కొండ బత్తుల రమేష్ బాబు, డాక్టర్ సయ్యద్ వలీవుల ఖాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జూనియర్ సీనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## హలో ఆర్ఎంపి, పిఎంపి... చలో హైదరాబాద్

**నర్సంపేట, ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్ హలో గ్రామీణ వైద్యుడ చలో హైదరాబాద్ ఈనెల 18వ తారీకు మంగళవారం రోజునతెలంగాణ రాష్ట్రంలోని అన్ని సంఘాల ఉమ్మడి గ్రామీణ వైద్యుల బహిరంగ సభ కు ప్రతి గ్రామీణ వైద్యుడు హాజరు కావాలని అనుభ వ వైద్యుల సంఘాల సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షులు అనుభవ వైద్యులసంఘాల రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకటనారాయణ పిలుపునిచ్చారు. దశాబ్దాల కాలం నుండి ఆర్ఎంపీల పీఎంపీల చట్టబద్ధత కోసం పోరాడుతున్న తరుణంలో దివంగత ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒక జీవో నెం 429/1273ఇచ్చినారు. వారి మరణానంతరం దశాబ్ద కాలం పాటు ఎలాంటి గుర్తింపు రాలేదు మరల 2024 కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టింది. మరలా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కావున ఆ జీవో ప్రకారం గుర్తింపు ఇచ్చి గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని దానికి అనుగుణంగానే రేపు జరగబోయే ఆర్ఎంపీ, పిఎంపి ల బతుకు భరోసా బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అధినాయకులు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు మన సెలబస్ తయారుచేసిన జన విజ్ఞాన వేదిక ప్రొఫెసర్ బ్రహ్మ రెడ్డి జన విజ్ఞాన దర్శని అధ్యక్షులు రమేష్ రాష్ట్రంలో ఉన్న అన్ని సంఘాల నాయకులు, పాల్గొంటున్నారు గ్రామీణ వైద్య సోదరులు మన కోసం జరుగుతున్న ఈ సమావేశానికి మనం తప్పకుండా హాజరు కావాలని ప్రభుత్వానికి మన బలం చూపించాలని మనవి చేస్తూ ఎవరు ఎన్ని చెప్పినా ఈ మీటింగ్ కు వచ్చి ఈ బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో అనుభవైద్యులసంఘాల సమైక్య డివిజన్ కార్యదర్శి కే భరత్ కుమార్, కే వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు బి ధనుంజయ, జలగం రమేష్ నెక్కొండ మండల కార్యదర్శి ఐలయ్య యాదగిరి సీనియర్ వైద్య సోదరులు సమ్మయ్య మదర్ పాక యాదగిరి కుడికాల సాంబయ్య ఎం వెంకన్న విజయ్ రాములు అశోక్, తదితరులు పాల్గొన్నారు



## మత్స్య గిరీంద్రస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి...

• అరుదైన ఆలయానికి కొత్త హంగులు • భక్తులకు సౌకర్యాల కల్పన

• బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే సత్యనారాయణ





**శంకరపట్నం,ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని స్వామివారికి పట్టు వస్త్రాలు, పూలమాల సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అరుదైన శ్రీ మత్స్య గిరీంద్ర స్వామి దేవస్థానం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మానకొండూరు నియోజకవర్గం పరిధిలో ఉండడం, ఆ స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మత్స్యగిరీంద్ర స్వామి వారి కరుణాకటాక్షాలతో కొత్తగట్టు గ్రామ ప్రజలే కాకుండా నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు ఆయన చెప్పారు. కొండపైన కొలువైన ఈ ఆలయం పరిసరాలు అహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగి ఉండడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుందని ఆయన పేర్కొన్నారు. కొత్తగట్టు ఆలయానికి కొత్త హంగులు,తాను ఎమ్మెల్యేగా అయినప్పటి నుంచి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించానని అని చెప్పారు. ఈ ఆదాయానికి కొత్త హంగులు కల్పిస్తానని ఆయన చెప్పారు. ఈ క్రమంలోనే తాను చేసిన కృషి వల్లనే ఆలయం దశలవారీగా అభివృద్ధి చెందుతోందని, ఈ ఆలయంలో భక్తుల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగట్టు దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి జిల్లా కార్యదర్శి బందారు తిరుపతి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు పద్మ, కొత్తగట్టు గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు తిరుపతి, ఆలయ పూజారి మురళీధర చారితోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఆక్రమణ తొలగింపు

• వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ కొనసాగుతోంది: ఉప కమిషనర్ మోహన్ రెడ్డి • ఎవరైనా మళ్లీ రోడ్లపై ఆక్రమించి వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు: ట్రాఫిక్ సీఐ జి. ప్రశాంత్







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12:** శేర్లింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని మియాపూర్ మెట్రో స్టేషన్ పిల్లర్ నెంబర్ 6 00 నుండి ఇరువైపులా జాతీయ రహ దారిపై ఆక్రమించి పలు వ్యాపారులు కొనసాగిస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందుగానే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మూడు రోజుల నుండి జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ అధికారులు , పారిశుద్ధ్య విభాగం అధికారులు సిబ్బంది , విద్యుత్ శాఖ సిబ్బంది , పోలీస్ అధికారులు, రాదాలపై ఇరువైపులా గ్రీన్ బెల్ట్ ఏరియాలో ఏర్పాటు చేసుకున్న వివిధ వ్యాపారులను రోడ్డుపై నుండి జెసిబి ల ద్వారా తొల గించ మణి ఉప కమిషనర్ మోహన్ రెడ్డి ,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు. ఈ తొలగింపు కార్యక్రమంలో మియాపూర్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ తో పాటు సిబ్బంది, ఇతర జిహెచ్ఎంసి సంబంధించిన సంబంధిత సిబ్బంది అక్కడికి చేరుకొని తొలగించారు. బుధవారం రోజు ప్రారంభమైన తొలగింపు మరో వారం రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు. రామచంద్రపురం పోలీస్ స్టేషన్ , బిహెచ్ఇఎల్ కు ఎదురుగా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బ్రిడ్జి నిర్మాణం ప్రారంభం కానున్న నేపథ్యంలో టాపిక్ మరింత సులభంగా వారి గమ్యాలకు చేరేందుకు ఈ నియ మాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నట్లు ఆయన మీడియా మిత్రుల తో స్పష్టం చేశారు. ఆక్రమణలను జిహెచ్ఎం సి కమిషనర్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఈ ఆక్రమణల తొలగింపు కొనసా గుతున్నాయని పట్టణ ప్రణాళిక విభాగం అధికారి నాగిరెడ్డి తెలిపారు శాంతి భద్రతల పోలీసు బందోబస్తుతో ఆక్రమణ లు తొలగించారు .

## ఫోక్సో చట్టంపై అవగాహనా కార్యక్రమం

**బయ్యారం, ఫిబ్రవరి14(తెలుగు వెలుగు):** మండల కేంద్రంలో ఏపిఎం నరసింహారావు ఆధ్వర్యంలో షేర్ ఎన్జీవో జేఆర్సి సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఏపిఎం నరసింహారావు అధ్యక్షతన వహించగా కౌన్సిలర్ శ్రీలత మాట్లాడుతూ ఆడ పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని బాల్య వివాహాలు చేయడం వలన ఎదురయ్యే సమస్యల గురించి మానవ అక్రమ రవాణా గురించి బాల కార్మికుల వ్యవస్థ, ఫోక్సో చట్టం గురించి టోల్ ఫ్రీ నెంబర్స్ 1098 ,100 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజర్ ఉమామహేశ్వరి, సిసి లు వివోఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జనాభాకు తగ్గట్లుగా వస్తూత్పత్తి ఏదీ ?!

ద్రవ్యోల్బణం అరికట్టడానికి...దిగుమతులపై సుంకాలు తగ్గేలా చేయడానికి ముందుగా మన విదేశాంగ విధానం సమీక్షించుకోవాలి. దేశంలో వస్తూత్పత్తి పెరిగేలా చేఉకోవడంలో మనం చైనా నుంచి నేర్చుకోవాలి. వియత్నాం,క్యూబా, కొరియా లాంటి దేశాలు కూడా ప్రపంచంతో పోటీపడగలిగేలా వస్తూత్పత్తిలో ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికీ మనం ఎలక్ట్రానిక్ గూడ్స్ విషయంలో ప్రపంచ దేశాలపైనే ఆధారపడి ఉన్నాం. గూగుల్ సిఇవో, మైక్రోసాఫ్ట్ సిఇవోలు మనవారే ఉన్నా..ఈ రంగంలో మనం అంతగా రాణించడం లేదు. దేశీయంగా మన ఉత్పత్తులను పెంచుకుని మనం సుంకాలు విధించే స్థితిలో ఉంటే..అవి ప్రపంచ దేశాలకు అవసరమైతే మన డిమాండ్ పెరుగుతుంది. మేకిన్ ఇండియా, ఓకల్ ఫర్ లోకల్ వంటి నినాదాలు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు. దేశంలో మానవనరులు విపరీతంగా ఉన్నాయి. జనాభా 140 కోట్లు దాటి చైనాను మించి పోయాం. చైనా లాగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మనం ముందుకు పోవాలి. అందుకు అనుగుణంగా నిర్ణయాలు, ప్రోత్సాహకాలు అసవరం. మనదగ్గర పండే పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు, ఎగుమతులు చేసుకునేలా సరళీకరణ విధానాలు రావాలి. అప్పుడే బియ్యం, మిర్చి, పత్తి వంటివి ఎగుమతి కాగలవు. అలా మన వస్తువులకు సుంకాలను మనమే విధించగలం. ఇప్పుడు అమెరికా సుంకాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మనకు అవసరమున్న వస్తువులనే దిగుమతి చేసుకుంటే సుంకాల బాధతో పాటు, విదేశీమారకం బాధ తప్పుతుంది. కానీ దేశంలో ఇన్నేళ్లయినా ఈ విషయంలో మనం స్పష్టతతో లేమా అన్న అనుమానం కలుగుతోంది. అందుకే విదేశాలు ముఖ్యంగా అమెరికా లాంటి దేశాలు తీసుకునే నిర్ణయాలతో మన ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతున్నాం. చైనాలో అలాంటి పరిస్థితి మాత్రం కానరావడం లేదు. అందుకే అమెరికా అధ్యక్షుడిగా గెలిచిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో మన దేశంలోని సామాన్యులందరిపై ప్రభావం పడుతున్నది. సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇటీవల ట్రంప్ తీసుకున్న పలు నిర్ణయాలతో డాలర్ క్రమంగాబలపడుతున్నది.అదే క్రమంలో మన రూపాయి మరింత బలహీన పడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియా నుంచి వేల కోట్లను యూఎస్‌కు తరలించుకుపోతుండడంతో మన స్టాక్‌మార్కెట్లు కుదేలవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్రమంగా పతనమై.. మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల రేట్లు పెరుగు తున్నాయి. దీంతో విదేశీ మరకాల నిల్వలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసరాల రేట్లు పైకి ఎగబాకుతున్నాయి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు గోల్డ్ వైపు చూస్తుండడంతో వాటి రేట్లు సైతం అనూహ్యంగా అందనంతగా పెరుగుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.100కు, గోల్డ్‌రేట్‌రూ.లక్షకు చేరుతుందని.. దీని వల్ల మనదేశంలోని సామాన్యులపై మరింత భారం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బంగారం ధరలు చుక్కలు చూపుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రోజురోజుకూ పతనమవుతున్నది. ఇటీవలి కాలంలో వేగంగా పడిపోతున్న రూపాయి మారకం విలువ ఫిబ్రవరి 5న 87.38 ఆల్ టైమ్ కనిష్టానికి చేరింది. గతేడాది నవంబర్6న అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌విజయం సాధించడంతో డాలర్ బలపడ్తూ వస్తున్నది. ఇది రూపాయి విలువపై ప్రభావం చూపుతున్నది. నవంబర్ 5న డాలర్‌తో పోలిస్తే రూ.84.16 గా ఉన్న రూపాయి విలువ క్రమంగా తగ్గుతూ డిసెంబర్19న 85 మార్క్ చేరింది. ట్రంప్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించాక దూకుడుగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో కేవలం నెలన్నర వ్యవధిలో డాలర్‌విలువ 2 రూపాయల మేర పెరిగింది. ఇటీవల ట్రంప్.. కెనడా, మెక్సికో దేశాల వస్తువులపై 25 శాతం, చైనా వస్తువులపై 10 శాతం దిగుమతి సుంకం విధించారు. దీంతో అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు నెలకొని డాలర్ బలపడుతుండగా, డాలర్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉన్న ఆసియా కరెన్సీలు పతనం అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ రాణిస్తుండడం, అక్కడ బాండ్లపై మంచి రిటర్న్స్ వస్తుండటంతో మన దగ్గర విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్తున్నాయి. మన స్టాక్ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు జనవరి నుంచి ఇప్పటివరకు రూ.68,441 కోట్లకు పైగా వెనక్కి పట్టుకు పోయారు. దీని వల్ల స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోతోంది. డాలర్లకు డిమాండ్ పెరిగి, రూపాయి బలహీనపడుతోంది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు దారుణంగా పెరిగిపోతున్నాయి. దీంతో దిగుమతులు ఖరీదవుతున్నాయి. మరోపక్క ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు, లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి, ఉద్యోగాల్లో కోత, సరకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. అటు విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు, ఖర్చుల మొత్తం పెరిగి తల్లిదండ్రులు తల పట్టుకుంటున్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించడంతో ముమ్మందు నిత్యావసరాల ధరలు మరింత పెరుగుతాయనే భయాందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో దేశీయంగా మానవవనులను ఉపయోగించుకోవాలి. ఏదో ఒకపనిద్వారా ప్రపంచానికి అవసరమైన వస్తువుల ఉత్పత్తిపై దృష్టి సారించాలి. దీంతో నిరుద్యోగం నిర్మూలించడంతో పాటు, వస్తూత్పత్తి పెరిగి, అంతర్జాతీయ మార్కెట్‌లో నిలదొక్కుకోగలం.

# స్థానిక ఎన్నికలే లక్ష్యంగా రాజకీయాలు

- బిసి నినాదంతో అడుగులేస్తున్న పార్టీలు
- కులగణన సర్వే ద్వారా లబ్ది పొందాలన్న ఎత్తుగడలు





**నిజామాబాద్,ఫిబ్రవరి14:** స్థానిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ అందరిదీ బిసిల దారిగా మారింది. బిసిలపై గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రేమను ఒలకబోస్తున్నారు. 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బిసి బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో అన్ని పార్టీలది బిసి దారి కావడం గుర్తించాలి. దీంతో రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అన్ని పార్టీలు ప్రధానంగా బీసీ, వర్గీకరణ అంశాలపై దృష్టి పెడుతున్నాయి. రాష్ట్రమంతా కులగణన చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే తప్పులతడకగా మారిందని బిజెపి, బిఆర్‌ఎస్‌లు విమర్శిస్తున్నాయి. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ఆయన మొత్తం బిసి గళాన్ని ఎత్తుకున్నారు. బీసీ నేతలు ఆర్. కృష్ణయ్య.. ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తీన్మార్ మల్లన్న కూడా బీసీ జపం చేస్తున్నారు. బీసీ ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా ఎత్తుగడలు వేస్తున్నారు. బీసీల విషయంలో వీరిని ఆయా పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు నడిపిస్తున్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తున్నది. ఎమ్మెల్సీ కవిత బిసి నినాదంతో రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ఎలుగెత్తు తున్నారు. అందుకే స్థానిక ఎన్నికల్లో 'బీసీ' అంశమే ప్రధాన ఎజెండాగా ముందుకెళ్లేందుకు పార్టీలన్నీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. బీసీల అంశాన్ని కాంగ్రెస్ తనకు అనుకూలంగా మలుచుకుంటే .. బీఆర్‌ఎస్ మాత్రం అదే అస్త్రాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రయోగి స్తున్నది. కుల గణన పక్రియ కాంగ్రెస్‌కు ప్రతికూలంగా చేసేందుకు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నది. కులగణన అంశంపై బీజేపీ పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నది. పార్టీ బలోపేతంతో పాటు రాష్ట్రంలో తమ పార్టీ పాగా వేసేలా వ్యూహాత్మక ఎత్తుగడ వేస్తున్నది. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం చేస్తానని ఇప్పటికే ప్రకటించగా.. ఇక రాష్ట్ర అధ్యక్ష పదవిని సైతం బీసీకే ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తున్నది. గతంలో బీజేపీ స్టేట్ చీఫ్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన బండి సంజయ్ను÷– నియమించిన విషయాన్ని గుర్తు చేస్తున్నది. త్వరలో ప్రకటించబోయే స్టేట్ చీఫ్ కూడా బీసీ వ్యక్తే అనే సంకేతాలు ఇచ్చింది. కుల గణనపై చర్చలో భాగంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కూడా బీసీ జనాభాను తక్కువ చేసి చూపించిందని ఆరోపించారు. దీంతో బీసీల నుంచి మద్దతు లభిస్తుందని ఆ పార్టీ భావిస్తున్నది. పార్టీ లైన్‌కు భిన్నంగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ అంశాన్ని ఎత్తుకున్నారు. ఏడాది క్రితమే యునైటెడ్ ఫూలే ఫ్రంట్ ఏర్పాటు చేసి బీసీ సంఘాలను ఏకం చేసే ప్రయత్నం చేశారు. తరచూ వారితో సమావేశమవుతూ కాంగ్రెస్ 42శాతం హామీపై ఒత్తిడి తేవాలని దిశానిర్దేశర చేశారు. బీసీ సంఘాలతో పలుమార్లు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సైతం ప్రభుత్వం వెల్లడించిన కుల గణన గణాంకాలను తప్పుల తడక అని విమర్శించారు. ఇటీవల హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో బీసీలతో కలిసి భారీ బహిరంగ సభ కూడా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కులగణన సర్వే వివరాలు వెల్లడించడంతో రానున్న స్థానిక ఎన్నికల్లో ఈ అంశం ప్రధానాస్త్రంగా మారింది. దేశంలో ఏ రాష్ట్రం కూడా కులగణన చేయలేదని, ఇచ్చిన మాటప్రకారం తాము చేసి చూపించామని ప్రజల్లోకి వెళ్లేందుకు కాంగ్రెస్ పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నది. సర్వేలో పాల్గొనని వారి కోసం 28 వరకు మరో అవకాశం ఇచ్చామని, దీనిని ఉపయోగించుకోవాలని బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ అంటున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం సర్వే చేసిందని చెబుతున్నారు. ఇక బీఆర్‌ఎస్ పార్టీ.. కులగణన సర్వే తీరుపై విమర్శలు చేస్తున్నది. కులగణన సర్వే సరిగా చేయలేదని, బీసీ జనాభా లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని ప్రభుత్వాన్ని ఎండగడుతున్నది. ఇది బీసీ వ్యతిరేక సర్కార్ అంటూ ప్రజల్లోకి వెళ్లేందుకు బీసీ నేతలను సమాయత్తం చేస్తున్నది. కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బీజేపీ.. తెలంగాణలో గ్రామస్థాయి లోకి వెళ్లేందుకు బీసీ అంశాన్ని బ్రహ్మాస్త్రంగా వాడుకోవాలని చూస్తున్నది. భవిష్యత్తులో తమ పార్టీ గెలిస్తే బీసీ అభ్యర్థే ముఖ్యమంత్రి అని ఇప్పటికే ప్రకటించింది. అంతేకాకుండా, బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా బీసీలకు ఇచ్చి.. తద్వారా లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటాలని వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నది. అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇటు కులగణన, అటు 4 పథకాలను ఒకే రోజు ప్రారంభించింది. ఇచ్చిన మాట అమలు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు సాగుతున్నది. ఇందులో భాగంగా శాస్త్రీయంగా, సమగ్రంగా, పకడ్బందీగా కుల గణనను నిర్వహించి.. బీసీలతోపాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓసీల జనాభా లెక్కలు తేల్చినట్టు ప్రభుత్వం ప్రకటించింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా కుల గణన చేశామని ఆ పార్టీ నేతలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. సంక్షేమ, అభివృద్ధి పనులకు కులగణన డేటా ఉపయోగంగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్టుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను రాజకీయంగా కల్పిస్తామని, లీగల్ గా చిక్కులు వచ్చినా పార్టీపరంగా న్యాయం చేసి.. మాటకు కట్టుబడి ఉంటామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త



రేషన్ కార్డుల జారీ పక్రియను ఒకేరోజు ప్రారంభించింది. ఈ పథకాలను గడప గడపకూ అందించాలని ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం.. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేసింది. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతోపాటు వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధుల ద్వారా కుల గణన అంశంతోపాటు 4 పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధమవు తున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి, పార్లమెంట్ ఎన్నికల్లో కోలుకోలేని దెబ్బ తగిలిన బీఆర్‌ఎస్ పార్టీ మళ్లీ ప్రజల్లో సానుభూతి సాధించుకుని, వచ్చే ఎన్నికలకు సిద్ధంకావాలని చూస్తోంది. అందుకే ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నిక లకు దూరంగా ఉంటున్నది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా కనీసం పరువు నిలుపుకోవాలని బీఆర్‌ఎస్ తన వ్యూహాలకు పదును పెట్టింది. ప్రభుత్వం బహిర్గతం చేసిన కుల గణన లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని ఆ పార్టీ బీసీ నేతలతో విమర్శలు చేయిస్తున్నది. ఈ సర్వే పెద్ద బోగస్ అంటూ బీసీలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నది. ఇది బీసీ వ్యతిరేక ప్రభుత్వమని ముద్ర వేసేందుకు బీసీలను ప్రధానాస్త్రంగా వినియోగించుకుంటున్నది. బీసీలకు కాంగ్రెస్ సర్కారు అన్యాయం చేస్తున్నదని, అందుకే జనాభా లెక్క తక్కువ చేసి చూపిస్తున్నదని, 42శాతం రిజర్వేషన్ హామీ తుంగలో తొక్కిందంటూ విమర్శలు గుప్పిస్తున్నది.



# నేడు సంత్ సేవాలాల్ జయంతి

- గిరిజనుల ఆరాధ్యంగా వెలుగొందిన మహానుభావుడు

**అనంతపురం,ఫిబ్రవరి14:** భారతగడ్డపై పలు సందర్భాల్లో కారణ జన్ములు అనేకులు జన్మించారు. అలాంటి వారిలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఒకరు. సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవంగా నిలిచాడు. 1739 ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా రాంజీనాయక్ తండాలో భీమా నాయక్, ధర్మిణి భాయి దంపతులకు జన్మించాడు. చిన్నతనం నుంచే ఆయనలో సేవాగుణం ఉండేది. ఆవులు కాయడానికి వెళ్ళేటప్పుడు తల్లి కట్టియిచ్చిన సద్దిని తాను తినకుండా ఆకలితో ఉన్నవాళ్లకు పెట్టేసేవాడు. తాను బంకమట్టితో రొట్టెలు చేసుకొని తినేవాడు. ఈ వింత ప్రవర్తన తల్లిదండ్రులకు, తండాలోని జనాలకు ఆశ్చర్యం కలిగించేది. జాతర్ల సమయంలో జంతుబలిని ఒప్పుకునేవాడు కాదు. 'ఒకవేళ అమ్మవారికి బలి ఇష్టమైతే నేనే బలై పోతాను' అని సేవాలాల్ అమ్మవారి కాళ్ల దగ్గర తన తలను ఉంచుతాడు. 'నా రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇవ్వమ'ని ప్రార్థిస్తాడు. అమ్మవారు కరుణిస్తుంది. 'నిజమైన భక్తుడు సమాజానికి సేవకుడు. అతని నాయకత్వంలో ప్రయాణించండి' అని జగదాంబ ఆశీర్వదిస్తుంది. అప్పటి నుంచి జగదాంబ మాతనే తన గురువుగా స్వీకరించాడు. ఆయన లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చాడు. 10 కోట్ల లంబాడా ప్రజలు ఎక్కడైనా ఒకే రకంగా నేడు మాట్లాడుకోగలుగుతున్నారంటే అది ఆచన చలవే అని చెప్పక తప్పదు. స్థిర నివాసం లేకున్నా తమ కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో బంజారాలు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారు. 'సాతీ భవానీ పూజా విధానాలు ఆచరించే బంజారాల జాతికి ఆయనే దార్శనికుడు. రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు బంజారాలు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లిం పాలకుల మత ప్రచారంతో బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురయ్యింది. అలాంటి పరిస్థితులలో బంజారాలను మంచిమార్గంలో నడిపించడానికి సేవాలాల్ అవతరించారు. ఆయన బోధనల ద్వారా బంజారాజాతి నడుచుకుంది. సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. వీరిలో 'పెరిఫర్' ఒకటి. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి. అహింస మహా పాపమని, మద్యం , ధూమపానం శాపమని హితవు పలికాడు. ఒకప్పుడు హైదరాబాదులో మశూచి వ్యాధి ప్రబలింది. సంత్ సేవాలాల్ మహారాజ్ ఉన్న బంజారా హిల్స్ ప్రాంతానికి మాత్రం ఆ వ్యాధి సోకలేదు. ఆయన మహిమను గుర్తించిన రాజు.. సేవాలాల్ ఆశీస్సులతో ఆ వ్యాధిని నిర్మూలించాడని చరిత్ర తెలుపుతోంది. సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సంత్ శ్రీ సేవాలాల్. మనిషి మనీషిగా ఎలా ఎదగాలో నేర్పినవాడు. ఆదర్శవంతమైన ఆయన జీవితాన్ని అందరూ ఆచరించాలి. మహారాష్ట్రలోని పొరాగఢ్ లో తుది శ్వాస విడిచారు. ఆయన జయంతి, వర్ధంతులను ఏటా అక్కడ ఘనంగా నిర్వహిస్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోంది. లంబాడీలు, బంజారాలు, సుగాలీలు, గ్వార్ భాయ్ అని పిలవబడుతున్న ఈ గిరిజనులు ప్రపంచవ్యాప్తంగా గోర్ బంజారాలుగా పేరుపొందారు. మధ్య యుగంలో మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా పృథ్వీరాజ్ చౌహాన్ పక్షాన పోరాడిన వీరోచిత చరిత్ర బంజారాల సొంతం. దక్కన్ పీఠభూమిలో లంబాడీలు కాకతీయుల కంటే ముందే ఉన్నారని, సంచార జాతివారైనా వీరు రజాకార్లతో పోరాడారు. బంజారాలు ఎవరికీ హాని తలపెట్టేవారు కాదని, సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీకలనీ చరిత్ర ద్వారా తెలుస్తుంది.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శనివారం,
15 ఫిబ్రవరి 2025





# ఆర్‌సీబీ అభిమానులు డైహార్డ్ ఫ్యాన్స్

- వారికి ప్రేమ, కోపం రెండు ఎక్కువే
- ఆర్‌సీబీ మహిళా టీమ్ కెప్టెన్ స్మృతి మంధాన

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అభిమానులను ఉద్దేశించి ఆ ఫ్రాంచైజీ మహిళా టీమ్ కెప్టెన్ స్మృతి మంధాన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆర్‌సీబీ అభిమానులు డైహార్డ్ ఫ్యాన్స్ అని, వారికి ప్రేమ, కోపం రెండు ఎక్కువేనని తెలిపారు. బాగా ఆడితే వారే ప్రశంసిస్తారని, విఫలమైతే మాత్రం గట్టిగానే విమర్శిస్తారని అభిప్రాయపడ్డారు. వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2025 సీజన్‌కు రంగం సిద్ధమైంది. శుక్రవారం ఈ క్యాష్ రిచ్ లీగ్‌కు తెరలేవనుండగా.. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఆర్‌సీబీ, గుజరాత్ జెయింట్స్ తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ నేపథ్యంలో మాట్లాడిన స్మృతి మంధాన ఆర్‌సీబీ ఫ్యాన్ బేస్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'బయట ఏం జరుగుతుందనేది మాకు అనవసరం. టీమ్‌గా క్వాలిటీ క్రికెట్ ఆడేందుకు ప్రయత్నిస్తాం. ఆర్‌సీబీకి ఫ్యాన్స్ బేస్ భారీ స్థాయిలో ఉంటుంది. మిగతా జట్లతో పోల్చితే మాపై వచ్చే ప్రశంసలు, విమర్శలు కాస్త ఎక్కువగానే ఉంటాయి. ఇలా ఉండటం వల్ల మైదానంలో సమష్టిగా పోరాడుతాం. ఎక్కడికెళ్లినా అభిమానులు ఆర్‌సీబీ అంటూ గట్టిగా నినాదాలు చేయడం బాగుంటుంది. వారి స్లోగన్స్‌ను మేం పాజిటీవ్‌గా తీసుకుంటాం. డబ్ల్యూపీఎల్ వేలం తర్వాత మా జట్టులోని ఆటగాళ్లు చాలా మంది గాయపడ్డారు. దాంతోనే గత సీజన్ విన్నింగ్ టీమ్‌లోని చాలా మంది ఆటగాళ్లు అందుబాటులో లేకుండా పోయారు. మా ఆల్‌రౌండర్ సోఫీ డివైన్ లేకపోవడం మాకు తీవ్రమైన లోటే. గత పదేళ్లుగా ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుతంగా రాణించింది. అయితే ఆమె నిర్ణయాన్ని మేం గౌరవిస్తాం. ఆటగాళ్లకు గాయాలు కావడంపై ఇప్పటికే జట్టులో చర్చించాం. అయినా, మా బ్రాండ్ క్రికెట్‌ను ఆడేందుకు ప్రయత్నిస్తాం. మెరుగైన ప్రదర్శన చేసి టైటిల్ నిలబెట్టుకునేందుకు పోరాడుతాం.'అని స్మృతి మంధాన చెప్పుకొచ్చింది.

# ఈడెన్ గార్డెన్స్‌లో 2025 ఐపీఎల్ ఫైనల్?

- త్వరలోనే ఐపీఎల్ 2025 పూర్తి షెడ్యూల్ విడుదల
- మార్చి 21న ఇండియన్ ప్రీమియర్ లీగ్ మొదలు



క్రికెట్ ఫ్యాన్స్‌కు కిక్ ఇచ్చే టోర్నమెంట్లు వరుసగా వస్తున్నాయి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, ఆ తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఒకదాని తర్వాత ఒకటి జరగనున్నాయి. దీంతో ఈ ఫిబ్రవరి నుంచి దాదాపు మే వరకు ఫ్యాన్స్‌కి అన్‌లిమిటెడ్ క్రికెట్ ఎంటర్‌టైన్‌మెంట్ లభించనుంది. ఈ నెల 19న ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీ మార్చి 9న ముగుస్తుంది. ఆ వెంటనే మార్చి 21న 2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్2025 సీజన్ ప్రారంభమవుతుందని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు స్పష్టం చేసింది. అయితే ఐపీఎల్ 18వ ఎడిషన్ మొత్తం షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు. కేవలం 38 రోజుల్లో టోర్నమెంట్ ప్రారంభం కానుంది. దీంతో త్వరలోనే బీసీసీఐ ఐపీఎల్ పూర్తి షెడ్యూల్ విడుదల చేస్తుందని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. స్పోర్ట్స్ టాక్ రిపోర్ట్ ప్రకారం, ఒక వారంలో, బీసీసీఐ 2025 సీజన్ పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమయ్యే ముందే ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో ఎవరు తలపడుతారో తెలిసిపోతుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఈవెంట్‌ను ప్రారంభించడం ఐపీఎల్ ట్రెడిషన్. కాబట్టి మార్చి 21న కేకేఆర్‌తో మొదటి మ్యాచ్ ఎవరు ఆడతారో వేచి చూడాలి. ఈసారి ఈడెన్ గార్డెన్స్ ఐపీఎల్ 18వ ఎడిషన్ చివరి మ్యాచ్‌కి ఆతిథ్యం ఇస్తుందని భావిస్తున్నారు. ప్లేఆఫ్ 2 కూడా కోల్‌కతాలో ఆడే అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్నారు. ప్లేఆఫ్ 1, ఎలిమినేటర్ మ్యాచ్‌ల విషయానికొస్తే, అవి సన్‌రైజర్స్ హైదరాబాద్ హోమ్ గ్రౌండ్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతాయని సమాచారం. ఈ సీజన్‌లో మొత్తం 74 మ్యాచ్‌లకు 10 జట్లకు 11 వేదికలను ఉపయోగించనున్నట్లు గతంలో నిర్ధారించారు. దీంతో రాజస్థాన్ రాయల్స్ న్యూట్రల్ వెన్యూలో రెండు హోమ్ మ్యాచ్‌లు ఆడుతుంది. అంటే రాజస్థాన్ జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో ఐదు మ్యాచ్‌లు, అస్సాంలోని బర్సాపరా క్రికెట్ స్టేడియంలో రెండు మ్యాచ్‌లు ఆడనుంది. అలానే ఢిల్లీ క్యాపిటల్స్ , గత సంవత్సరం మాదిరిగానే, వైజాగ్ స్టేడియంలో తమ రెండు హోమ్ మ్యాచ్‌లను ఆడనుంది. మిగిలిన హోమ్ గేమ్‌లు (ఐదు) ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతాయి. పిచ్ క్వాలిటీని మెయింటైన్ చేయడానికి.. లోకల్ మ్యాచ్‌లు, ప్రాక్టీస్ సెషన్లు లేదా సీజన్‌కు ముందు ఏదైనా అనధికారిక ఈవెంట్లకు ఐపీఎల్ వెన్యూలను



ఉపయోగించకూడదని స్టేట్ అసోసియేషన్లకు బీసీసీఐ స్పష్టం చేసింది. అలానే మొదటి సారి 2025లో ఐసీసీ ప్లేయర్స్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేస్తున్నారు. క్రికెటర్లు చేసే తప్పులకు ఐసీసీ రూల్స్ ప్రకారం చర్యలు ఉంటాయి. ఈ నిబంధనలతో, స్లో ఓవర్ రేట్ల కారణంగా కెప్టెన్లు, జట్లపై భారీ జరిమానాలు ఉండవచ్చు. కొన్ని గత ఎడిషన్ల మాదిరిగా, 2025లో మిడ్-సీజన్ ట్రాన్స్‌ఫర్ విండో ఉండదు. దీని వలన జట్లు తమ స్క్వాడ్‌లను ప్రారంభం నుంచి కచ్చితంగా ప్లాన్ చేసుకోవాలి. మార్చి 21కి ముందే తమ స్క్వాడ్‌లతో ఆయా ఫ్రాంచైజీలు ప్రీ-సీజన్ శిక్షణా శిబిరాలకు సిద్ధమవుతు న్నాయి. గతంలో కొన్ని ఐపీఎల్ మ్యాచ్‌లను నిర్వహిం చిన గౌహతి, ధర్మశాలకు మళ్లీ అవకాశం ఇవ్వను న్నారు. గత సీజన్‌లో వివాదాస్పదంగా మారిన ఇంపా క్ట్ ప్లేయర్ రూల్, 2025 లో కూడా అమల్లో ఉంది.

# విరాట్ కోహ్లీ రికార్డ్‌ను బ్రేక్..

- అత్యంత వేగంగా 6 వేల పరుగుల మైలురాయి
- చరిత్ర సృష్టించిన బాబర్ ఆజామ్



పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజామ్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ వన్డేల్లో అత్యంత వేగంగా 6 వేల పరుగుల మైలురాయి అందుకున్న బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్ ఫైనల్లో బాబర్ ఆజామ్ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఫకార్ జమాన్‌తో ఇన్నింగ్స్ ప్రారంభించిన బాబర్ ఆజామ్.. జాకోబ్ డఫ్ఫీ వేసిన ఏడో ఓవర్‌లో ఓవర్‌పిచ్‌డ్ డెలివరీని కవర్స్ వైపు ఆడి 6000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. 123వ ఇన్నింగ్స్‌లోనే బాబర్ ఆజామ్ ఈ ఫీట్ సాధించి.. హషీమ్ ఆమ్లాను సమం చేశాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టాడు. భారత మాజీ కెప్టెన్ 136 ఇన్నింగ్స్‌ల్లో 6వేల పరుగులు పూర్తి చేశాడు. కేన్ విలియమ్సన్, డేవిడ్ వార్నర్ 139 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించగా.. శిఖర్ ధావన్ 140 ఇన్నింగ్స్‌ల్లో 6 వేల పరుగులను పూర్తి చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో బాబర్ ఆజామ్ 26 ఏళ్ల పాత రికార్డ్‌ను అధిగమించాడు. 1992 వరల్డ్ ఛాంపియన్స్‌లో పాకిస్థాన్ మాజీ ఓపెనర్ సయీద్ అన్వర్ 150 ఇన్నింగ్స్‌ల్లో 6000 పరుగుల చేసి ఆ దేశం తరపున అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. తాజా బాబర్ ఆజామ్ అతన్ని అధిగమించాడు. బాబర్ ఆజామ్ ఇప్పటికే వన్డేల్లో అత్యంత వేగంగా 5వేల పరుగులు చేసిన బ్యాటర్‌గా రికార్డు సాధించాడు. 2023లో 97 మ్యాచ్‌ల్లో అతను ఈ ఘనతను అందుకున్నాడు. వన్డే ప్రపంచకప్ 2023 అనంతరం బాబర్ ఆజామ్ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. గత ఏడు ఇన్నింగ్స్‌ల్లో 2 హాఫ్ సెంచరీలు మాత్రమే చేశాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు వామప్‌గా జరుగుతున్న తాజా సిరీస్‌లోనూ బాబర్ ఆజామ్ దారుణంగా విఫలమయ్యాడు. తాజా మ్యాచ్‌లోనూ 29 పరుగులే చేసి వెనుదిరిగాడు. ఔటైన ఫ్రస్టేషన్‌లో బ్యాట్‌ను కిందపడేసాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. సౌతాఫ్రికాతో జరిగిన గత మ్యాచ్‌లో 23 పరుగులే చేసిన బాబర్ ఆజామ్.. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 10 పరుగులే చేసి విఫలమయ్యాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు అతని పేలవ ఫామ్ పాకిస్థాన్ జట్టును ఆందోళనకు గురిచేస్తోంది. కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్(46), సల్మాన్ అఘా(45) నాలుగో వికెట్‌కు 88 పరుగులు జోడించడంతో పాకిస్థాన్ 200 పరుగుల మార్క్‌ను ధాటగలిగింది.ఖ

# ఐసీసీ ప్రవర్తన నియమావళి ఉల్లంఘన..

## - ముగ్గురు పాక్ ప్లేయర్లపై జరిమానా విధింపు

ముక్కోణపు వన్డే సిరీస్ లో ఓవర్ యాక్షన్ చేసినందుకు గాను ముగ్గురు పాకిస్థాన్ క్రికెటర్లపై ఐసీసీ కన్నెర్ర చేసింది. ఐసీసీ ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినందుకుగాను ముగ్గురు క్రికెటర్లు షాషిన్ షా అఫ్రిది, సౌద్ షకీల్, సబ్ స్టిట్యూట్ ఫీల్డర్ కమ్రాన్ గులామ్ లపై కొరడా ఝుళిపించింది. ఆర్టికల్ 2.12 ను ఉల్లంఘించినందుకుగాను షాషిన్ పై 25 శాతం జరిమానా విధించింది. సౌతాఫ్రికాతో మ్యాచ్ సందర్భంగా ఆ జట్టు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు 28వ ఓవర్లో బ్యాటర్ మథ్యూ బ్రిట్జ్ ను అడ్డుకున్నందుకు గాను ఐసీసీ జరిమానా విధించింది. ఇక షకీల్, గులామ్ .. ఆర్టికల్ 2.5 ఉల్లంఘించినందుకుగాను వారి మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించింది. సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా రనౌట్ అయిన సందర్భంగా అనుచితంగా సంబరాలు చేసినందుకుగాను వీరిద్దరిపై కొరఢా ఝుళిపించింది. అలాగే ఈ ముగ్గురికి ఒక డీ మెరిట్ పాయింట్ కేటాయించింది. గత 24 నెలల్లో వీళ్లు ఒక్క డీ మెరిట్ పాయింట్ కూడా లేకపోవడంతో ప్రస్తుతానికి నిషేధం లాంటి ముప్పులేదు. మరోవైపు తమకు విధించిన శిక్షలను ఆటగాళ్లు అంగీకరించారని ఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో శిక్షపై అప్పీలు లాంటివేమీ లేదని వ్యాఖ్యానించింది. ఇక ఈ మ్యాచ్ లో పాక్ ప్లేయర్ల ఓవరాక్షన్ పై సోషల్ మీడియాలో క్రికెట్ ప్రేమికులు ట్రోల్ చేస్తున్నారు. ముఖ్యంగా సౌతాఫ్రికా బ్యాటర్ మథ్యూను మొరటుగా అడ్డుకున్న షాహిన్ వ్యవహార శైలిని తప్పుపడుతున్నారు. క్రీడా స్ఫూర్తిని మరిచి మరీ షాహిన్ ప్రవర్తించారని దుమ్మెత్తి పోస్తున్నారు. అలాగే బవుమా ఔటైన క్రమలో పాక్ ఆటగాళ్లు షకీల్, గులామ్ చేసిన సంబరాలు కూడా శ్రుతి మించాయని చురకలు అంటించారు. ఏదేమైనా సౌతాఫ్రికాతో మ్యాచ్ లో పాక్ ఆటగాళ్ల ఓవర్ యాక్షన్ సరికాదని నెటిజన్లు సూచిస్తున్నారు.

# మార్చి 23న రాజస్థాన్‌తో తలపడనున్న హైదరాబాద్!?

- తొలి మ్యాచ్‌ను సొంత మైదానంలో ఆడే అవకాశం!

క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 మరికొన్ని రోజులు ప్రారంభంకానుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన కొద్ది రోజుల్లోనే ఈ క్రేజీ టీ20 లీగ్ స్టార్ట్ అవ్వనుంది. అయితే, ఇంకా కిక్ ఇచ్చే వార్త ఏంటంటే.. ముందుగా షెడ్యూల్ చేసిన తేదీ (మార్చి 23) కంటే ఒకరోజు ముందే సీజన్ స్టార్ట్ కానుంది. మార్చి 22న 18వ ఎడిషన్ ఐపీఎల్ ప్రారంభంకానుంది. ఈ మేరకు క్రిక్‌బజ్ వర్గాలు పేర్కొన్నాయి. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరగనుంది. ఇక గత సీజన్‌లో ఫైనల్‌కు చేరిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తన తొలి మ్యాచ్‌ను సొంత మైదానం ఉప్పల్ స్టేడియంలో ఆడనుంది. రాజస్థాన్ రాయల్స్‌తో మార్చి 23న తలపడనున్నట్లు కథనాలు పేర్కొన్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్ మ్యాచ్ మే 25న జరిగే అవకాశం ఉంది. అయితే, ఐపీఎల్ వర్గాల నుంచి మాత్రం అధికారికంగా దీనిపై ఎలాంటి ప్రకటన వెలువడలేదు. షెడ్యూల్‌కు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. మొత్తం మ్యాచ్‌లు 12 మైదానాల్లో జరగనున్నాయి. అహ్మదాబాద్, ముంబయి, చెన్నై, బెంగళూరు, లఖ్‌నవూ, ముల్లాన్‌పుర్, దిల్లీ, జైపుర్, కోల్‌కతా, హైదరాబాద్ స్టేడియాలతోపాటు గువాహటి, ధర్మశాల కొన్ని మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. రాజస్థాన్ రాయల్స్‌కు గువాహటి రెండో హోం గ్రౌండ్‌గా.. పంజాబ్ కింగ్స్‌కు ధర్మశాల రెండో సొంత మైదానంగా ఉండనున్నాయి. మొత్తం 10 టీమ్స్ ఐపీఎల్ 2025 సీజన్‌లో పోటీ పడనున్నాయి. ఆర్సీబీ కొత్త కెప్టెన్‌గా రజత్ పటీదార్ నియమితులైన సంగతి తెలిసిందే. ఇప్పటికే ముంబయికి హార్దిక్, చెన్నైకి రుతురాజ్ గైక్వాడ్, హైదరాబాద్‌కు పాట్ కమిన్స్, గుజరాత్‌కు గిల్, లఖ్‌నవూకు రిషభ్ పంత్, రాజస్థాన్‌కు సంజుశాంసన్, పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్ అయ్యర్ ఉన్నారు. ఐతే, కోల్‌కతా నైట్‌రైడర్స్, దిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్లను నియమించాల్సిఉంది. దిల్లీకి కేఎల్ రాహుల్ లేదా అక్షర్ పటేల్ సారథ్యం వహించే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ఆ హీరోతోనే మోహన్‌బాబు బయోపిక్ తీస్తా : మంచు విష్ణు



తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడు మంచు మోహన్ బాబుకి ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. హీరోగా, విలన్ గా, కామెడీ విలన్ గా, కమెడియన్ గా, క్యారక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో విభిన్నమైన పాత్రల్లో సినీ అభిమానులను అలరించారు. 565కి పైగా చిత్రాల్లో తన విలక్షమైన నటనతో, డైలాగ్ డెలివరీతో మెప్పించారు. అందుకే ఫ్యాన్స్ ఆయన్ను 'డైలాగ్ కింగ్' అని, 'కలెక్షన్ కింగ్' అని పిలుచుకుంటున్నారు. నటుడిగానే కాకుండా నిర్మాతగానూ రాణించారు. సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్ళ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోహన్ బాబు బయోపిక్ తీయాలని ఆయన పెద్ద కొడుకు మంచు విష్ణు ఆశ పడుతున్నారు. 'కన్నప్ప' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా మంచు విష్ణు తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన తండ్రి మోహన్ బాబు బయోపిక్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇప్పటికిప్పుడు తన తండ్రి బయోపిక్ తీయాలనే ఆలోచన లేదని, కానీ భవిష్యత్ లో తీసే అవకాశం ఉందని తెలిపారు. కానీ అందులో తాను హీరోగా నటించనని, ఎందుకంటే తన తండ్రి పాత్రకి పూర్తి స్థాయిలో న్యాయం చేయలేనని అన్నారు. మోహన్ బాబు బయోపిక్ తీస్తే మాత్రం కచ్చితంగా తమిళ హీరో సూర్యతో తీస్తానని మంచు విష్ణు చెప్పారు. తన బ్యానర్ లో సొంత నిర్మాణంలో ఆ బయోపిక్ రూపొందిస్తానని పేర్కొన్నారు. ఇక హీరో సూర్యతోనూ మంచు ఫ్యామిలీకి సత్సంబంధాలు ఉన్నాయి. గతంలో సూర్య హోమ్ బ్యానర్ లో తెరకెక్కిన 'ఆకాశం నీ హద్దురా' సినిమాలో మోహన్ బాబు కీలక పాత్ర పోషించారు. ఆ సమయంలో ఇరువురు చాలా సార్లు కలుసుకున్నారు. సూర్య సైతం మోహన్ బాబు అంటే తనకు చాలా గౌరవం ఉందని పలు సందర్భాల్లో అన్నారు. మరి ఫ్యూచర్ లో మోహన్ బాబు బయోపిక్ తీయాలని అనుకుంటే, సూర్య లీడ్ రోల్ లో నటిచడానికి అంగీకరిస్తారేమో చూడాలి.



## వాలెంటైన్స్ డే మీకోసం కాదు...
## కేవలం వాళ్లకోసమే...

**• వాలెంటెన్స్‌డేకు సరికొత్త అర్థం చెప్పిన ఉపాసన**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరంలేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఏదోక పోస్ట్ చేస్తుంటారు. అలాగే అప్పుడప్పుడు చరణ్, క్లింకారకు సంబంధించిన ఫోటోస్, మూవీ అప్డేట్స్ పై షేర్ చేస్తూ ఫాలోవర్లను ఆక్టట్టుకుంటారు. తాజాగా ప్రేమికుల దినోత్సవం సందర్భంగా మెగా కోడలు ఉపాసన ఆసక్తికర పోస్ట్ చేసింది. వాలెంటైన్స్ డేకు సరికొత్త అర్థం చెబుతూ ఉపాసన షేర్ చేసిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతుంది. ఫిబ్రవరి 14న కేవలం కొందరి కోసమే అంటూ ఫన్నీగా పోస్ట్ చేసింది. ఇది చూసిన నెటిజన్స్ ఫన్నీగా రియాక్ట్ అవుతున్నారు. ఇంతకీ ఉపాసన ఏం పోస్ట్ చేసిందో తెలుసా.. ? ప్రస్తుతం ఉపాసన కొణిదెల చేసిన పోస్ట్ నవ్వులు పూయిస్తుంది. "వాలెంటైన్స్ డే అనేది 22 ఏళ్లు. అంతకంటే తక్కువ వయసు ఉన్న అమ్మాయిలకు సంబంధించినది. మీరు అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారు అయితే.. ఆంటీ దయచేసి ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే కోసం ఎదురుచూడండి" అంటూ పోస్ట్ చేశారు ఉపాసన. ఆమె పోస్టుకు స్మైలీ ఎమోజీలను సైతం జత చేయడంతో నెట్టింట వైరలవుతుంది. ఉపాసన పోస్ట్ పై నెటిజన్స్ క్రేజీగా రియాక్ట్ అవుతున్నారు. ఇక చరణ్ సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే సంక్రాంతి కానుకగా గేమ్ ఛేంజర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చాడు. డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ పొలిటికల్ యాక్షన్ చిత్రంలో కియారా అద్వానీ, అంజలి, ప్రకాష్ రాజ్, శ్రీకాంత్ కీలకపాత్రలు పోషించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా మిక్స్డ్ టాక్ అందుకుంది. ప్రస్తుతం చరణ్ డైరెక్టర్ బుచ్చిబాబు సరన దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు.

## ప్రేమికుల రోజు సందర్భంగా ఇన్‌స్టాలో ఫొటోలు షేర్ చేసిన ఆ ముగ్గురు హీరోయిన్లు

**• ఫొటో అందాలతో ఉక్కిరిబిక్కిరవుతున్న నెటిజన్లు**



హీరోయిన్, ఒక్కో భామ ఒక్కో స్టైల్లో అందాలను ప్రదర్శిస్తుంటుంది. కొందరు బుల్లి బట్టలు వేసుకుని అందాలను ప్రదర్శిస్తుంటారు.. మరి కొందరు ట్రెడిషనల్ వేర్‌లో మైండ్ బ్లాక్ చేస్తుంటారు. ఒంపు సొంపులు కనిపించేలా మరి కొంత మంది ఎక్స్ పోజింగ్ చేస్తుంటారు. ఇక ఇన్ స్టాలో ప్రస్తుతం భామలు వదిలిన ఫోటోలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. వాలెంటైన్స్ డే స్పెషల్ అన్నట్టుగా ఒక్కొక్కరు ఒక్కోలా కనువిందు చేస్తున్నారు. ప్రభాస్ ఫౌజీతో పాన్ వరల్డ్‌గా ఫేమస్ కాబోతోంది ఇమాన్వీ. ఇప్పటికే ఈ మూవీ సెట్‌లో ఈ భామ సందడి చేసింది. ప్రభాస్ పెట్టిన ఫుడ్‌ను కూడా టేస్ట్ చేసింది. అన్ని రకాల వంటల్ని చూసి ఇమాన్వీ మైండ్ తిరిగిపోయి ఉంటుంది. ఇక ఈ భామ ఇప్పుడు క్యూట్‌గా పోజులు పెట్టి అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ఇక వితిక అయితే పదేళ్లు వెనక్కి వెళ్లింది. పడ్డానండి ప్రేమలో సినిమా టైంలోని ఫోటోలను షేర్ చేసింది. వరుణ్ సందేశ్‌తో చేసిన ఈ సినిమాతోనే వీరి ప్రయాణం మొదలైందన్న సంగతి తెలిసిందే. ఇక తమ పరిచయానికి పదేళ్లు అన్నట్టుగా వితిక ఇలా పాత ఫోటోల్ని వదిలింది. ఈ పదేళ్లలో వీరిద్దరూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. తాజాగా స్రవంతి చొక్కారపు.. కుర్రాళ్లు చొక్కాలు చించుకునేట్టుగా చేసింది. తన ఎద అందాలను చూపించీ చూపించుకుండా.. వదిలిన ఫోటోలతో ఇన్ స్టాలో అగ్గి రాజేసినట్టు అయింది. స్రవంతి దెబ్బకు నెటిజన్లు అంతా నోరెళ్లబెట్టేస్తున్నారు. అమ్మో.. అంటూ ఆ అందాల ఆరబోతని చూసి కామెంట్లు పెడుతున్నారు. సోషల్ మీడియాలో బ్యూటీలు ఇలా అందాలను ప్రదర్శిస్తూనే ఫాలోయింగ్‌ను పెంచుకుంటారు. ఇక వాలెంటైన్స్ డే అంటూ కొందరు భామలు మరింతగా కుర్రాళ్లను కవ్విస్తున్నారు. అషూ, ఆండ్రియా వంటి వారు కూడా రకరకాల ఫోటోలను వదులుతూ నెట్టింట్లో నానా హంగామా చేస్తున్నారు. నిరుపమ్ పరిటాల అయితే ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌లో ఎంజాయ్ చేస్తున్నాడు.




## ఆకట్టుకుంటున్న హరిహరవిరమల్లు పోస్టర్

హరి హర వీరమల్లు నుంచి వాలెంటైన్స్ డే సందర్భంగా ఓ కూల్ పోస్టర్‌ను వదిలారు. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ ఈ పోస్టర్‌లో ఎంతో చూడముచ్చటగా కనిపిస్తున్నారు. ఈ ఇద్దరికి మంచి రొమాంటిక్ సాంగ్ కూడా ఉన్నట్టుగా కనిపిస్తోంది. కొల్లగొట్టినాదిరో అంటూ సాగే రెండో పాటను ఫిబ్రవరి 24న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. ఈ రెండో పాటకు సంబంధించిన అప్డేట్ ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. మాట వినాలి అంటూ వదిలిన ఫస్ట్ సింగిల్‌కు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు ఆలస్యం అవుతూనే వస్తోంది. మార్చి 28న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తారని యూనిట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. మధ్యలో ఈ మూవీని వాయిదా వేస్తారని అన్నారు. రెండు పార్టులుగా సినిమాను విడగొట్టిన సంగతి తెలిసిందే. మొదటి పార్టుని చాలా వరకు క్రిష్ కంప్లీట్ చేశాడు. కానీ ఇప్పుడు ఈ ప్యాచ్ వర్క్‌లు మిగతా పనుల్ని ఏఎం రత్నం కొడుకు జ్యోతి కృష్ణ కంప్లీట్ చేస్తున్నాడు. హరి హర వీరమల్లు రెండో పార్ట్ మొత్తాన్ని కూడా జ్యోతి కృష్ణ తెరకెక్కిస్తాడు. అసలు ఈ మొదటి పార్ట్ షూటింగ్ ఎప్పుడు ఫినిష్ అవుతుందా? అని అంతా ఎదురుచూస్తున్నారు. చెప్పిన టైంకి సినిమాను డెలివరీ చేస్తారా? అనే అనుమానం అందరిలోనూ ఉంది.

## యూత్ ఆడియెన్స్‌కు కిక్కిచ్చేలా బ్యూటీ పోస్టర్

ఆయ్, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం వంటి హిట్ చిత్రాల్లో తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్న అంకిత్ కొయ్య ఇందులో హీరోగా నటిస్తున్న చిత్రం 'బ్యూటీ'. 'త్రిబాణదారి బార్బరిక్' అంటూ ఓ మైథలాజికల్ థ్రిల్లర్ మూవీతో వానరా సెల్యూలాయిడ్ ఆడియెన్స్‌ను మెప్పించేందుకు ఈ చిత్రంతో రెడీ అవుతోంది. వానరా సెల్యూలాయిడ్, మారుతీ టీం ప్రొడక్ట్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'బ్యూటీ' చిత్రానికి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ వర్ధన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కె ఆర్ బన్సాల్ నిర్మించారు. నీలఖి హీరోయిన్ గా నటించారు. తాజాగా 'బ్యూటీ' అనే టైటిల్‌ను ప్రకటించడంతోపాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. మోషన్ పోస్టర్‌లో చూపించిన బీచ్, రోడ్డు, ఇళ్లు..ఆ తరువాత చివర్లో హీరో హీరోయిన్లను రొమాంటిక్‌గా చూపిస్తూ టైటిల్‌ను చూపించిన తీరు అద్భుతంగా ఉంది. యూత్ ఆడియెన్స్‌కు కిక్కిచ్చేలా ఉంది పోస్టర్. నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా శ్రీ సాయి కుమార్ దారా పని చేస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు.




## కొన్ని కండీషన్స్ ఎంతో కోల్పోయా : మృనాల్‌ఠాగూర్

మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుని ఇండస్ట్రీలోనే సెన్సేషన్ అయ్యింది. అయితే కెరీర్ తొలినాళ్లల్లో తన తల్లిదండ్రులు పెట్టిన కండిషన్ వల్ల ఎన్నో సినిమా ఆఫర్స్ కోల్పోయానని తెలిపింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా? హీరోయిన్ మృణాల్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. 2022లో విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని సాధించింది. ఈ సినిమాతో పాన్ ఇండియా లెవల్లో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాల్లో నటించింది. కాలేజీ రోజుల్లోనే మరాఠీ సీరియల్లో నటించింది మృణాల్. ఆ తర్వాత హిందీలో మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఆ తర్వాత హలో నందన్ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. రాహుల్ జాదవ్ దర్శకత్వం వహించిన మరాఠీ భాషా చిత్రంలో ఆమె కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ సినిమా తర్వాత మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఈ క్రమంలోనే కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో ఆఫర్స్ కోల్పోయిందట. గతంలో ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. తాను ఎన్నో హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. కెరీర్ తొలినాళ్లల్లో తాను రొమాంటిక్ సీన్లలో నటించనని తన తల్లిదండ్రులు షరతు పెట్టారని.. దీంతో తాను



చాలా హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. నటి కావాలనే తన కల చెదిరిపోతుందనే భయంతో ఆమె తన తల్లిదండ్రులతో మాట్లాడి.. రొమాంటిక్ చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపింది. ప్రస్తుతం మృణాల్ పూజా మేరీ జాన్, హై జవానీ తో ఇష్క్ హోనా హై, సర్దార్ సన్ 2, తుమ్ హై తో , డకోయిట్: ఎ లవ్ స్టోరీ వంటి చిత్రాల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఆమె 'డగోయి ట్: ఎ లవ్ స్టోరీ' చిత్రంలో యాక్షన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మొదట్లో ఈ సినిమాలో నటి శ్రుతి హాసన్ నటించాల్సి ఉంది. కానీ కొన్ని సమస్యల కారణంగా ఆమె ఆ ప్రాజెక్ట్ నుండి తప్పుకుంది. అడివి శేష్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను నూతన దర్శకుడు షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656